

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 211 | గురువారం 06- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## విదేశాలకు వెళ్లండి, కానీ తిరిగి రండి: విద్యార్థులకు వెంకయ్యనాయుడు




## దేవరపల్లిలో జగన్ పర్యటన..

ప్రతిమించిన శ్రేణుల ఉత్సాహం!



తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో జగన్ పర్యటన

వైసీపీ కార్యకర్తల అతి ఉత్సాహంతో తీవ్ర గందరగోళం

హెలిప్యాడ్ వద్ద బారికేడ్లను తోసుకువచ్చిన శ్రేణులు

బైక్‌లతో విన్యాసాలు, సైలెన్సర్లు తీసివేసి హంగామా

కార్యకర్తల తీరుతో తీవ్ర ఇబ్బందులు పడిన స్థానికులు

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..



విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష

రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు

మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి

ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ (ఎజు=) అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని

## సింధు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్

### విశాఖ అరిలోవలో శంకుస్థాపన

విశాఖలో పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌కు శంకుస్థాపన

ఇది బహుళ క్రీడా కేంద్రం, సీఎం చంద్రబాబు సూచనతోనే రూపకల్పన

సంస్థలే ఛాంపియన్లను నిర్మిస్తాయని, క్రీడలు వ్యక్తిత్వాన్ని పెంచుతాయని వ్యాఖ్య

ఏపీని క్రీడాకారులను తయారు చేసే గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యం

ప్రతి బిడ్డలో స్ఫూర్తి నింపిన సింధుకు లోకేశ్ అభినందనలు



ఒలింపిక్ పతకాలను అథ్లెట్లు గెలుస్తారని, కానీ ఆ ఒలింపిక్ కలలను సాకారం చేసేది అకాడమీలేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పీవీ సింధు అకాడమీ అలాంటి ఛాంపియన్లను తయారుచేసే గొప్ప సంస్థగా ఎదుగుతుందని ఆయన ఆకాంక్షించారు. బుధవారం విశాఖపట్నంలో 'పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' శంకుస్థాపన కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ అకాడమీ కేవలం ఒక భవనం కాదని, భావి భారత ఛాంపియన్లకు పునాది అని ఆయన అభివర్ణించారు.

# సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట..



### పాఠశాల విద్యకే రూ.44,527 కోట్లు

కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు

10 వేల పాఠశాలల్లో సూపం క్లీన్ క్యాంపస్ పథకం

కళాశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు

సంక్షేమ పథకాలకు భారీ నిధుల కేటాయింపు

అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యం

ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది.

# కర్ణాటక కాంగ్రెస్‌లో రెబెల్ మంటలు.



కర్ణాటకలో మంత్రి పదవులు దక్కక కాంగ్రెస్‌లో మొదలైన రాజీనామాలు

రాజీనామాలను నిమిషాల్లో ఆమోదిస్తానన్న సీఎం డీకే శివకుమార్

2028లో పార్టీ పతనం తప్పదంటూ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్య

అసమ్మతి నేతలను బుజ్జగించేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం

ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలోని కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ కలకలం రేపుతోంది. మంత్రి పదవులు దక్కని పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసమ్మతి స్వరం వినిపిస్తుండటంతో పార్టీలో సంక్షోభం ముదురుతోంది. కొందరు రాజీనామాలకు

## "బ్లాస్ట్ కాదు వేస్ట్".. విజయ్ సర్కారు తొలి బడ్జెట్‌పై స్టాలిన్ స్పందన ఇదే!



టీవీకే ప్రభుత్వ తొలి బడ్జెట్‌పై విరుచుకుపడిన స్టాలిన్

ఇది ద్రవిడ మోడల్ బడ్జెట్‌కు రీమేక్ అని తీవ్ర విమర్శ

ఎన్నికల కీలక హామీలను విస్మరించారని ఆరోపణ

డీఎంకే పథకాలకే పేర్లు మార్చారని ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్య

అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న ప్రతిపక్ష డీఎంకే

తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌పై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందని, ఇందులో కొత్తదనం లేదని, దూరదృష్టితో కూడిన పథకాలు కరవయ్యాయని ఆయన విమర్శించారు.

## శ్రీశైలం నుంచి రాయలసీమకు నీటి విడుదల..



శ్రీశైలం జలాశయంలో 119 టీఎంసీల నీరు ఉందన్న నిమ్మల

రాబోయే 10 రోజుల్లో మరో 100 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని వెల్లడి

చెన్నై తాగునీటి అవసరాలకు 10 టీఎంసీల నీరు అవసరమవుతాయన్న మంత్రి

# రైతుల ఆత్మహత్యలు కనబడడం లేదా





ఏపీలో చంద్రబాబు పాలనలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పొగాకు యార్డులో రైతులను పరామర్శించి.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు

చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి

దేవరపల్లి పర్యటలో జగన్ ఘాటు విమర్శలు

పొగాకు రైతులకు జగన్ పరామర్శ

## 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు

నిరసనకారుల ఇళ్లపైకి గూండాలను పంపారు

మీడియా సమావేశంలో రాహుల్ ఆరోపణలు



## కర్ణాటక కాంగ్రెస్‌లో రెబెల్ మంటలు..

సిద్ధపడగా, మరికొందరు పార్టీ భవిష్యత్తుపైనే సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇంది నియోజకవర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యే యశ్వంతరాయగౌడ పాటిల్ ఇప్పటికే తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. సాగర్ ఎమ్మెల్యే బేలూరు గోపాలకృష్ణతో పాటు మరికొందరు కూడా ఇదే బాటలో ఉన్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాలపై మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణ స్పందిస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో డీకే శివకుమార్ పార్టీని నడపడం కష్టమని, 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ మట్టికరిచినా ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. "రాజీనామా చేయాలనుకునే వారు నిరభ్యంతరంగా చేయవచ్చు. వారి రాజీనామాలను నిమిషాల్లో ఆమోదిస్తాను. ఎవరినీ బలవంతంగా ఆపలేం" అని ఘాటుగా హెచ్చరించారు. పార్టీ భవిష్యత్తు ముఖ్యమనుకునే వారు ఇక్కడే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితి చేయి దాటుతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణదీప్ సుర్జేవాలా అసమ్మతి నేతలను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. వారికి బోర్డులు, కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులు ఆఫర్ చేస్తున్నప్పటికీ నేతలు వెనక్కి తగ్గడం లేదు. ఒకవేళ నేతలు పట్టు వీడకపోతే వారి రాజీనామాలను ఆమోదించడానికి కూడా వెనుకాడవద్దని హైకమాండ్ రాష్ట్ర నాయకత్వానికి సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

## రైతుల ఆత్మహత్యలు కనబడడం లేదా

కొనుగోలు కేంద్రం వారితో ముఖాముఖి అయ్యారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ. చంద్రబాబు వల్ల ప్రజలకు బాధే మిగిలింది. 27 నెల బాబు పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనబడటం లేదా?. బాధిత రైతు కుటుంబాలను కనీసం పరామర్శించలేదు. చంద్రబాబు పాలనలో రైతులు నష్టపోయారు. పొగాకుతో పాటు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారు. గిట్టుబాటు ధర రాక వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు పరామర్శించలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో పొగాకు ధర రూ.289గా ఉంది. కానీ, ఇప్పుడు కేజీ పొగాకు ధర రూ.236 మాత్రమే పలుకుతోంది. కూటమి ఉత్తరాది ప్రాంతంలో టొబాకో బోర్డు 49.70 మిలియన్ కేజీల పొగాకును కొనుగోలు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ 10 మిలియన్ కేజీలు (20? కంటే తక్కువ) మాత్రమే కొనుగోలు చేశారు. ?రాష్ట్రంలో ఈ సంవత్సరం 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కాగా. ఇప్పటివరకు కేవలం 47.3 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు జరిగింది. వేలం కేంద్రాలలో 30నుండి 40శాతం వరకు పొగాకును రిజెక్ట్ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రతి గ్రేడ్‌కు ప్రారంభ ధరను నిర్ణయించడం వల్ల కంపెనీల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర లభించింది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ. 7,800 కోట్ల మేర కొనుగోళ్లు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. 84.66 లక్షల మంది రైతులకు రూ. 2,050 కోట్లు అందించాం. చంద్రబాబు వచ్చాక సున్నా వడ్డీ పథకం రద్దు చేశారు. రైతు భరోసా సాయంలో కూడా కోతలు పెట్టారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరం. కూటమి ప్రభుత్వం దళారీతో రాజీ పడింది. దళారులు సిండికేటుగా మారి రైతుల పొట్టగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకుంటాం' అని హామీ ఇచ్చారు. అంతకుముందు.. వైఎస్ జగన్‌తో దేవరపల్లి పొగాకు రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర లేదని వాపోయిన పొగాకు రైతులు. కూటమి ప్రభుత్వం వచ్చాక నష్టపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీగానీ ఇక్కడికి రాలేదన్న రైతులు. 98 శాతం పొగాకును రూ.170కే కొంటున్నారు. మీరు వస్తున్నారని రూ.10 పెంచారు. వైఎస్సార్‌సీపీ హయాంలో లక్ష వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో రుణానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కేజీ పొగాకుకు రూ.70 నష్టపోతున్నాం. పొగాకు కొనే దాని కంటే రిజక్ట్ చేసేదే ఎక్కువ. ఎకరానికి రూ.3 లక్షల పెట్టుబడి.. గిట్టుబాటు రావడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో లోగ్రేడ్ పొగాకు కూడా కొనేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వంతో మేము నష్టపోతున్నాం అని అన్నారు.

## శ్రీశైలం నుంచి రాయలసీమకు నీటి విడుదల..

రాయలసీమ ప్రాంత తాగునీటి అవసరాలను తీర్చేందుకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను అధిగమించేందుకు రాబోయే 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను ప్రధానంగా తాగునీటి అవసరాలకే భద్రపరచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం శ్రీశైలంలో 119 టీఎంసీల నీరు నిల్వ ఉందని, రాబోయే పది రోజుల్లో మరో 100 టీఎంసీల మేర వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి ఉన్న 63 శాతం వాటాలో మొదటి ప్రాధాన్యత ప్రజల తాగునీటికే ఇస్తున్నామని స్పష్టం చేశారు.హంద్రీనీవా పరిధిలోని జలాశయాల తాగునీటికి 13 టీఎంసీలు, పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు 10 టీఎంసీల నీటిని రేపటి నుంచి విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే అంతర్రాష్ట్ర ఒప్పందంలో భాగంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా చెన్నై తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు, నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల పరిధిలో తాగునీటి కోసమై 32 టీఎంసీలు అవసరమవుతాయని చెప్పారు. వర్షాలు, ఇన్ ఫ్లో పరిస్థితులను ప్రతి వారం సమీక్షిస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళతామన్నారు. జిల్లాల కలెక్టర్లతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి నిమ్మల ఆదేశించారు.

## 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు

నీట్ పేపర్ లీక్ వివాదంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువత నిరసనలు తెలిపారు. అయితే, విద్యార్థుల్ని బలప్రయోగం, బెదిరింపులతో కేంద్రం అణచివేసిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులతో కలిసి ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల ఇళ్లకు గుండాలను పంపించారని, 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనకారులు రాజ్యాంగ పరిరక్షకులని, కూప్పకూలుతున్న పనికిరాని విద్యా వ్యవస్థను ప్రశ్నిచడంలో ఎలాంటి తప్పు లేదని అన్నారు. నిరసనల్లో పాల్గొన్న వారి ఇళ్లకు గుండాలను పంపించారని, ఆ తర్వాత 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించి, ఆ క్షమాపణలు అంగీకరించారని, ఇది పూర్తిగా అర్ధరహితం, దీనిని తాము అంగీకరించమని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని, వారిని వేధించారని ఆరోపించారు. దేశంలో పారదర్శకంగా పనిచేసే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్యార్థులు ఎలాంటి హింసకు పాల్పడలేదని, వారిపై లాఠీచార్జ్ చేయడం, వేధించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై గర్వంగా ఉందని పేర్కొన్నారు.

## హర్మూజ్ తెరవకుంటే అంతే సంగతులు
## మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు

జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

## అవసరమైతే వందసార్లయినా అరెస్ట్ అవుతా
## ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు: ఉదయనిధి

సినీ నటి త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యల వివాదంలో అరెస్టయి, విడుదలైన.. డీఎంకే సీనియర్ నేత, తమిళనాడు ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విడుదల అనంతరం తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో ఉన్న ఫొటోను సోషల్ మీడియా 'ఎక్స్'లో షేర్ చేసిన ఆయన.. రాజకీయ ఒత్తిళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు. 'నేను కలైంజర్ మనవడిని.. ఎంకే స్టాలిన్ కుమారుడిని.. డీఎంకే కార్యకర్తను. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు. రైతుల కోసం పోరాడే క్రమంలో ఒక్కసారి కాదు.. అవసరమైతే వందసార్లు అరెస్ట్ అయ్యేందుకైనా సిద్ధమే. ప్రజాసేవను ఎలాంటి అణచివేత ఆపలేదు' అని ఉదయనిధి స్టాలిన్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. అంతకుముందు.. త్రిషా కృష్ణన్‌పై ఉధయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. దీంతో మంగళవారం(ఈనెల 4న) పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం సాయంత్రం విడుదల చేశారు. ఆ తర్వాత అధికార పక్షాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారాయన. రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనను అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. తంజావూరులో తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి అసత్య ప్రచారం చేశారని, తప్పుడు కేసులు బనాయించి రాజకీయంగా వేధించేందుకు యత్నించారన్నారు. అరెస్ట్ చేసిన సమయంలో తానేమాత్రం భయపడలేదని, మీడియా ఎదుట ఈ చర్యను హాస్యాస్పదంగా భావిస్తున్నానని చెప్పి మరీ పోలీసులతో వెళ్లానని తెలిపారు. తానెప్పుడూ పారిపోలేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గబోనని చెప్పుకొచ్చారు ఉదయనిధి. లాగే గతంలో కరూర్ తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ.. అధికార పక్షంపై ఉధయనిధి విమర్శలకు దిగారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తన అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్ష, ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## తమిళనాట తొలి బడ్జెట్
## ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

### 'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు కేటాయింపు
### పథకం కింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర

తమిళనాడు ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. సీఎంగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకొచ్చిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి వ్యక్తమైంది. ఆర్థిక మంత్రి ఎన్. మేరీ విల్సన్ దీనిని సభ ముందుంచారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మహిళా సంక్షేమం, మౌలిక సదుపాయాలపై విజయ్ సర్కార్ ఈ పద్దులో ప్రధానంగా దృష్టిసారించింది. ఎన్నికల హామీల్లో భాగమైన 'అన్నన్ సీర్ తిట్టమ్'ను టీవీకే ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. దానికింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీరను అందిస్తారు. ఈ పథకం కోసం రూ.812 కోట్లు కేటాయించారు. 2031 నాటికి ఐదు లక్షల మందికి కృత్రిమ మేధలో శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు ఈ శిక్షణ అందనుంది. వెట్రిథిరన్ ట్రైనింగ్ స్కీమ్ కింద దశలవారీగా లక్షమంది ఉద్యోగార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందనున్నారు. రూ.2వేల కోట్లతో విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్ అందించేందుకు వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్‌ను బ్జడెట్‌లో ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ కోసం ఈ ఏడాదికి రూ.300 కోట్లు కేటాయించారు. 'పుతియా పయనం-పుతియా వేగం' పథకం కింద 11వ తరగతి చదివే 5.3 లక్షల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందించనున్నారు. వాటితో పాటు హెల్మెట్లు, వాటిల్ బాటిళ్లు ఇవ్వనున్నారు. కుటుంబ పెద్దగా ఉన్న మహిళకు ప్రతినెలా రూ.2,500, ఏడాదికి ఉచితంగా 6 వంటగ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం, మహిళలకు అన్ని ప్రభుత్వ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం వంటి హామీలపై మాత్రం బడ్జెట్లో ప్రకటన రాలేదు.

## సింధు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్

ఈ అకాడమీ ఏర్పాటు వెనుక ఉన్న స్ఫూర్తిదాయక నేపథ్యాన్ని లోకేశ్ వివరించారు. "పీవీ సింధు తన హృదయానికి దగ్గరైన ఒక కలతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఒక బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మించాలనే తన ఆశయాన్ని పంచుకున్నారు. కానీ, మన ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉన్నదాని కంటే గొప్పగా ఆలోచించమని సవాల్ విసురుతారు. ఆయన సింధుతో 'కేవలం బ్యాడ్మింటనే ఎందుకు? అంతకు మించి ఆలోచించు. వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్న పిల్లలందరికీ శిక్షణ ఇచ్చే ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మించు' అని ప్రోత్సహించారు. ఈ రోజు మనం చూస్తున్న ఈ బృహత్ కార్యం ఆ దార్శనికతకు ప్రతిరూపం" అని లోకేశ్ తెలిపారు. ఇది కేవలం ఒక సౌకర్యం నిర్మించడం కాదని, ఒక వారసత్వాన్ని నిర్మించడం అని ఆయన అన్నారు.ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, చదువుతో పాటు క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. "తరగతి గది జ్ఞానాన్ని నిర్మిస్తే, క్రీడా మైదానం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అందుకే రాష్ట్రంలోని పాఠశాలల్లో శనివారాలను 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. విద్యార్థులకు నచ్చిన క్రీడను ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చి, వారికి అవసరమైన క్రీడా పరికరాలను అందిస్తున్నాం" అని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, గౌరవం, ఓటమిని ఎదుర్కొనే ధైర్యాన్ని నేర్పుతాయని, అందుకే ప్రతి బిడ్డ ఒక క్రీడ ఆడాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో సైబర్ సిటీ నిర్మిస్తున్నప్పుడు చాలా మంది సందేహాలు వ్యక్తం చేశారని, కంప్యూటర్లు కడుపు నింపుతాయా అని ప్రశ్నించారని లోకేశ్ గుర్తుచేశారు. "కానీ ఆ ఒక్క భవనం హైదరాబాద్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికింది. అదేవిధంగా, ఈ అకాడమీ కూడా ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో ఒక విప్లవాత్మక మార్పునకు ఉత్ప్రేరకంగా నిలుస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ దత్తాత్రేయకు 18 నెలల గడువు విధిస్తూ, 2028 మే నాటికి రిబ్బన్ కటింగ్ ఉండాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం గొప్ప విద్యార్థులు, పరిశ్రమలకే కాకుండా, గొప్ప క్రీడాకారులను తయారుచేసే గమ్యస్థానంగా మార్చడమే తమ కల అని లోకేశ్ అన్నారు. "ఈ అకాడమీ గేట్ల నుంచి ఒకనాడు ఆశతో అడుగుపెట్టిన చిన్నారి, కొన్నేళ్ల తర్వాత ఒలింపిక్ స్టేడియంలో మన మువ్వన్నెల జెండాను మోస్తుంది. ఆ ప్రయాణం ఇక్కడే ప్రారంభమైందని మనమందరం గుర్తుంచుకుంటాం. 'సింధు చేయగలిగితే, నేను కూడా చేయగలను' అని ప్రతి బిడ్డ నమ్మాలి" అని పిలుపునిచ్చారు. విశాఖను ఎంచుకున్నందుకు సింధుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## దేవరపల్లిలో జగన్ పర్యటన..

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లిలో వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ప్రదర్శించిన అతి ఉత్సాహం గందరగోళానికి దారితీసింది. తమ నాయకుడికి స్వాగతం పలికే క్రమంలో కొందరు కార్యకర్తలు విపరీత ధోరణులతో వ్యవహరించడం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. స్థానికంగా ఉన్న ఓ దుకాణాన్ని కూడా ధ్వంసం చేసినట్టు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, జగన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దేవరపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయిన వెంటనే, ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం లెక్కచేయకుండా తోసుకురావడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో బారికేడ్లు విరిగిపోయి, స్వల్పంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అంతేకాకుండా, దేవరపల్లి ప్రధాన రహదారులపై వైసీపీ కార్యకర్తలు బైక్‌లతో చేసిన హంగామా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. అనేకమంది యువకులు తమ బైక్‌ల సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దాలతో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపారు. ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదకరంగా బైక్ విన్యాసాలు చేస్తూ హల్‌చల్ సృష్టించారు. ఈ పరిణామాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తమ అభిమాన నేతపై ఉన్న ఉత్సాహాన్ని ప్రదర్శించే క్రమంలో కార్యకర్తలు శ్రుతిమించడం విమర్శలకు తావిచ్చింది.

## విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

ఆయన సూచించారు.ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఫీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో
## విద్యా రంగానికి పెద్దపీట..

2026-27 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఎన్.మారీ విల్సన్ ప్రకటించారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం 'పెరుంతలైవర్ కామరాజర్ మోడల్ స్కూల్స్' పేరుతో ఆధునిక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యతో పాటు భోజనం, వసతి, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారు. ఈ పథకానికి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.125 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు 'సూపర్ క్లీన్.. సూపర్ క్యాంపస్' పథకం కింద రూ.129 కోట్లు కేటాయించారు. తొలి దశలో 10 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఉన్నత విద్యనభ్యసించేవాళ్లకు 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' కింద ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసేందుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే అవగాహన కార్యక్రమాలకు రూ.7 కోట్లు కేటాయించారు.సంక్షేమ పథకాలకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకానికి రూ.560 కోట్లు కేటాయించింది. పెళ్లి రోజు వధువుకు ఎనిమిది గ్రాముల బంగారు నాణెం, పట్టు చీర అందించే పథకానికి రూ.812 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర అప్పులు గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయని మంత్రి తెలిపారు. అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## "బ్లాస్ట్ కాదు వేస్ట్"..

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ప్రజలు దీన్ని ఒక 'బ్లాస్ట్' అనుకుంటే, ఇది 'వేస్ట్'గా తేలింది. ఇది గత 'ద్రవిడ మోడల్' ప్రభుత్వ బడ్జెట్‌కు రీమేక్ తప్ప మరొకటి కాదు" అని స్టాలిన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం నుంచి ప్రజలు భారీ ప్రకటనలు ఆశించారని, కానీ వారి ఆశలన్నీ అడియాసలయ్యాయని అన్నారు. "ఈ బడ్జెట్ బాంబులా పేలుతుందని అందరూ అనుకుంటే, చివరికి తుస్సుమన్న పటాసులా మారింది" అని ఆయన ఎద్దేవా చేశారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే కొత్త రంగులు పులిమి, తమవిగా ప్రచారం చేసుకుంటున్నారని ఆక్షేపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ బిల్లుల గందరగోళం, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్‌లో ఏమాత్రం ప్రస్తావించలేదని స్టాలిన్ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో టీవీకే ఇచ్చిన ప్రధాన హామీల గురించి బడ్జెట్‌లో మౌనం వహించడంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. "మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ యువతకు రూ.4,000, ఏడాదికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పంట రుణాల పూర్తి మాఫీ వంటి హామీల ఊసే లేదు" అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రానికి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికను అందించడంలో ఈ బడ్జెట్ విఫలమైందని స్టాలిన్ దుయ్యబట్టారు.మరోవైపు, ప్రతిపక్ష నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా బడ్జెట్‌పై విమర్శలు గుప్పించారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రారంభించిన అనేక పథకాల పేర్లను మార్చి, టీవీకే ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటోందని ఆయన ఆరోపించారు. చెన్నైలోని సెక్రటేరియట్‌లో బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త పథకాలను తీసుకురాకుండా, పాతవాటినే కొత్త కార్యక్రమాలుగా చూపే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం నెరవేర్చని హామీలపై అసెంబ్లీలో నిలదీస్తామని ఉదయనిధి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, తంజావూరులో నటి త్రిషకు సంబంధించి చేసిన వ్యాఖ్యల కేసులో మంగళవారం పోలీసులు తనను అదుపులోకి తీసుకోవడాన్ని ఉదయనిధి ప్రస్తావించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రతిపక్ష నేతగా ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా అడ్డుకునేందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని డీఎంకే ఆరోపిస్తోంది.

# పేదల కంటికి వెలుగు..

# ఉచితంగా పది వేల శస్త్రచికిత్సలు!





## డయాబెటిక్ రెటినోపతిపై గ్రామీణ ప్రాంతాల్లో విశేష అవగాహన శిబిరాలు స్వామి నేత్రాలయ వైద్యులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సుష్మల సేవా దృక్పథం

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 5 ( నంది పత్రిక )**ఆధునిక వైద్యం ఖరీదవుతున్న ప్రస్తుత రోజుల్లో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామీణ పేదలకు, గిరిజనులకు ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తూ నంద్యాలకు చెందిన డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సుష్మ దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా వీరు వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి చూపును ప్రసాదించారు.

**ఉచిత సేవల ప్రస్థానం:**2007వ సంవత్సరంలో స్వామి నేత్రాలయ అండ్ స్కిన్ కేర్ హాస్పిటల్‌లో, డాక్టర్ ఎన్. పెద్దస్వామి శెట్టి మరియు సుభద్రా దేవి గారి పేర్ల మీద ఒక ట్రస్ట్ స్థాపించారు. ఈ ట్రస్ట్ ద్వారా ప్రతి నెలా ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ కోసం బయట రూ. 8,000 నుంచి రూ. 10,000 వరకు ఖర్చయ్యే పరిస్థితి ఉన్నప్పటికీ, ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు సుమారు 10 వేల మందికి పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు.

**సైలెంట్ కిల్లర్.. 'డయాబెటిక్ రెటినోపతి':** ప్రపంచంలోనే అత్యధికంగా షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్న దేశం మన భారతదేశమే కావడం ఆందోళన కలిగించే విషయం. షుగర్ వల్ల పైకి ఆరోగ్యంగా కనిపించినా, లోపల శరీరానికి ఆహారం అందించే రక్తనాళాలు తీవ్రంగా దెబ్బతింటాయని డాక్టర్ లక్ష్మయ్య వివరించారు. 100 మంది షుగర్ రోగులలో 90 మందికి ముందుగా కంటి నరంలోనే సమస్య బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. చాలామందికి ఈ విషయం తెలియక అంధత్వం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు:**కంటి నరాలపై షుగర్ చూపే ప్రభావం గురించి గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, గత ఏడాది కాలంగా ప్రత్యేకంగా డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం నుండి ఇప్పటిదాకా 10 క్యాంపుల ద్వారా సుమారు 20 నుంచి 30 గ్రామాలను కవర్ చేశారు. ఇటీవల జూలై 4వ తేదీన గోకవరంలో నిర్వహించిన మెగా క్యాంపులో సుమారు 500 మందికి ఉచితంగా కంటి, దంత, చర్మ వ్యాధుల పరీక్షలు చేశారు. ఈ క్యాంపులో గుర్తించిన 20 మంది గిరిజనులను నంద్యాలకు తీసుకువచ్చి, ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి మందులతో పాటు వారి స్వగ్రామాలకు పంపించారు.అవసరమైన వారికి ఉచితంగా లేజర్ చికిత్సలను కూడా ఇక్కడే అందిస్తున్నారు.

**ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు:** క్యాంపుల్లో కంటి నరాల పరీక్షలు చేయడానికి వీలుగా పోర్టబుల్ ఫండస్ కెమెరా వంటి ఆధునిక పరికరాలను అమెరికాలో ఉంటున్న తమ మిత్రులు డాక్టర్ సుబ్బారావు గారి ఆర్థిక సహకారంతో సమకూర్చుకున్నారు. ఈ క్యాంపుల నిర్వహణలో సత్య సేవా సమితి, స్థానిక సేవా సమితి సభ్యులతో పాటు ఉదయ్ శంకర్, సేవా భారతి రాంప్రసాద్, వాసుదేవరెడ్డి వంటి వారు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**వైద్యుల సూచన:** షుగర్ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా తమ వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కంటిచూపుతో పాటు కిడ్నీలు మరియు నరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని డాక్టర్ లక్ష్మయ్య హెచ్చరించారు. మొదటి నుంచే అప్రమత్తంగా ఉండి, చూపును కాపాడుకోవాలని వారు ప్రజలకు సూచించారు.



# శ్రీశైలం నుండి తక్షణం రాయలసీమ ప్రాజెక్టులలకు నీరివ్వాల్సిందే.

**తెలంగాణకు నీరిస్తున్నా ఏపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు.**

**'సీమ'ఎత్తిపోతలను ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఈదుస్థితి వచ్చేదా?**

**రాజోలి జలాశయాన్ని పూర్తి చేసి ఉంటే కేసి క్రింద ఇరుగారు పైర్లు పండేవి.**

**వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ధ్వజం.**



**ఖాజీపేట: నంది పత్రిక ప్రతినిధి జూలై 05** శ్రీశైలం జలాశయంలో 865 అడుగులకు మించి నీరు చేరినందున తక్షణం కేసీ కెనాల్, తెలుగు గంగతో పాటు రాయలసీమ ప్రాజెక్టులనన్నింటికీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తక్షణం నీరు విడుదల చేయాల్సిందేనని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో బుధవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణకు కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 800 అడుగుల నుంచే నీటిని విడుదల చేస్తున్నా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటతో చంద్రబాబు సర్కార్ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అటకెక్కించిందని, 'సిమ'ఎత్తిపోతలను పూర్తి చేసి ఉంటే మనం కూడా 800 అడుగులనుంచే నీరు తీసుకునే వారమని,'సీమ' ఎత్తిపోతల చేపట్టకపోవడంతోనే ఈదుస్థితి, పరిస్థితి దాపురించిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీశైలం జలాశయం నుండి తక్షణం నీటిని వదిలి కేసీ కెనాల్, గోరుకల్లు, అవుకు, గండికోట, వామికొండ, చిత్రావతి, పైడిపాలెం, మైలవరం ప్రాజెక్టులను నింపాలని, అలాగే... వెలుగోడు ప్రాజెక్టు సామర్థ్యం 17 టీఎంసీలు కాగా అందులో కేవలం మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నందున వెలుగోడు జలాశయాన్ని నింపి తెలుగు గంగ ప్రాజెక్టులైన ఎస్సార్-1, ఎస్సార్-2 లతో పాటు బ్రహ్మంసాగర్ లను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే వైయస్సార్ సిపి పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కేసీ కెనాల్ స్థిరీకరణ కోసం 2.95 టీఎంసీల సామర్థ్యంతో రాజోలు జలాశయాన్ని నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. జగన్ ప్రభుత్వం పాలన ఆమోదం తెలిపి 17-12-2019న 1357.10 కోట్ల నిధులను విడుదల చేసి టెండర్లు పించిందని, దానికి సంబంధించి ఎంఆర్ కెఆర్-రిత్విక్ (జె.వి) హైదరాబాద్ వారు పనులు చేయుటకు 31-03-2021 న అగ్రిమెంట్ కూడా చేయడం జరిగిందని అయినప్పటికీ పనులు మొదలు పెట్టలేదన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు ఎన్నికల సభలో 18-01-2025 న రాజోలి జలాశయాన్ని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. కానీ... చంద్రబాబు సర్కార్ వచ్చి రెండేళ్లు దాటినా రాజోలి ఊసేలేదన్నారు. తక్షణం రాజోలి జలాశయాన్ని పూర్తి చేస్తే వైయస్సార్ కడప జిల్లాలో కేసీ కెనాల్ క్రింద 92 వేల ఎకరాల ఆయకట్టు క్రింద రెండు పంటలు పండుతాయని...

ఆమేరకు రాజోలి జలాశయాన్ని తక్షణం నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రెడ్యం డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి పేర నాగార్జునసాగర్ కు బుధవారం నుంచి 4,267 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తూ, రాయలసీమకు నీటిని విడుదల చేయకపోవడం'సీమ' పట్ల సవతి తల్లి ప్రేమకు నిదర్శనమని ఆయన విరుచుకపడ్డారు. తక్షణం'సీమ'కు నీటిని విడుదల చేయకుంటే రైతాంగం, ప్రజల్లో తీవ్ర నిరసన జ్వాలలు తప్పవని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

# ఆగస్టు 7న కొలనుభారతీ క్షేత్రంలో శాకంభరీ ఉత్సవం



**శ్రీశైలం ఆగస్టు 05 (నంది పత్రిక)** శ్రీశైలదేవస్థాన దత్తత దేవాలయమైన కొలనుభారతీక్షేత్రంలో ఆగస్టు 7వ తేదీన సరస్వతీ అమ్మవారికి శాకంభరీ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకకల్యాణం కోసం మొట్టమొదటిసారిగా కొలను భారతి క్షేత్రంలో సరస్వతీ అమ్మవారికి ఈ విశేష ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ శాకంభరీ ఉత్సవంలో అమ్మవారిని పలు రకాల ఆకుకూరలు, కూరగాయలు, ఫలాలతో అలంకరింపజేసి విశేషపూజలు నిర్వహిస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు. ఉత్సవ కార్యక్రమానికి అవసరమైన వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, ఫలాలు మొదలైనవాటిని దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో దాతలు సమకూరుస్తున్నట్లుగా వారు తెలియజేశారు. ఉత్సవ కార్యక్రమములో భాగంగా ఆగస్టు 7వ తేదీన ఉదయం గం. 5.30 గలకు సుప్రభాత సేవను నిర్వహించడం జరుగుతుందన్నారు. తరువాత గం. 6.00 నుంచి గం. 7.30ల వరకు అమ్మవారికి ఉత్సవ సంబంధిత పూజాదికాలు జరిపించి, ఉదయం. గం. 8.00ల నుంచి మధ్యాహ్నం. 12.30 వరకు భక్తులకు దర్శనాలు మరియు ఆర్జితసేవలను నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం గం. 12.30ల నుంచి గం. 1.00ల వరకు అమ్మవారికి మధ్యాహ్నకాలార్చనలు, మహానివేదన ఉంటుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం గం. 1.00ల నుంచి గం. 2.30ల వరకు విరామం ఉంటుందన్నారు. తిరిగి గం. 2.30ల నుంచి సాయంత్రం గం. 5.00ల వరకు భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. సాయంత్రం గం. 5.00ల తరువాత అమ్మవారికి పూజాదికాలు జరిపి ఆలయద్వారాలను మూసివేయడం జరుగుతుందన్నారు. భక్తులందరు కూడా ఈ ఉత్సవంలో పాల్గొని శ్రీఅమ్మవారి కృపాకటాక్షాలను పొందవలసినదిగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు కోరారు.

## కడప కర్నూల్ జాతీయ రహదారిపై చెన్నూరులో సర్వీస్ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ఎన్ హెచ్ ఎ ఐ చైర్మన్...

**నంది ప్రతినిధి, ఆగస్టు 5, వైయస్సార్ కడప జిల్లా.** సానుకూలంగా స్పందించిన ఎన్ హెచ్ ఎ ఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ప్రస్తుతం చెన్నూరు పట్టణంలో జనాభా గమనయంగా పెరిగింది, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు, బస్ షెల్టర్స్, లేకపోవడం వల్ల పలు రోడ్డు ప్రమాదాలు సంభవించాయని లేఖలో పేర్కొన్న అవినాష్ రెడ్డి. ప్రమాదంలో తగ్గించేందుకు ఈ అంశాలపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంతోష్ కుమార్ యాదవ్ అభ్యర్థించిన వైయస్ అవినాష్ రెడ్డి. అవినాష్ రెడ్డి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించడం తీసుకుంటామని హామీ ఇచ్చిన చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్. కమలాపురం ముద్దనూరు స్టేషన్లో తిరుమల ఎక్స్ప్రెస్ నిలుపుదలకు పరిశీలన ఉందని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ రెడ్డి రైల్వే శాఖ స్పష్టత..కమలాపురం, ముద్దనూరు, రైల్వే స్టేషన్ లో తిరుమల ఎక్స్ప్రెస్ (ట్రైన్ నెంబర్.18521/18522) ఆల్టింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సమర్పించిన విజ్ఞప్తిపై గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డి ఆర్ ఎం) చంద్రశేఖర్ గుప్తా స్పందించారు. ఈ మేరకు ఆయన ఎంపీ అధికారికంగా లేక ద్వారా సమాచారం అందించారు. పర్యాయనాయకుల సౌకర్యార్థం తిరుమల ఎక్స్ప్రెస్ కు ఈ రెండు స్టేజీల్లో స్టాపేజ్ కల్పించి అంశాన్ని పరిశీలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఎంపీ వ్యక్తం చేసిన ప్రజాప్రయోజనాల దృశ్య ఈ ప్రతిపాదనను డివిజనల్ స్థాయిలో ఆమోదించి, తదుపరి పరిశీలన కోసం హెడ్ కోటర్స్ కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. రైల్వే బోర్డు నిబంధనలకు అనుగుణంగా తదుపరి ప్రణాళికలో దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని రైల్వే యంత్రంగా స్పష్టం చేసింది.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప శాసనసభ్యులు ఆర్ మాధవి మరియు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు...



**నంది ప్రతినిధి, ఆగస్టు 5, కడప జిల్లా.** కడప 26వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ చావలముడి శంకర్ ఆధ్వర్యంలో మాసాపేట కొత్తకోటలు మారమ్మ గుడి ఎదురుగా బూత్ నెంబర్ 175 నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరుగుతుంది. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో కూటం ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పుల ను, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలకు ఇంటింటికి వెళ్లి ప్రజలను వివరించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, టి ఎస్ ఎఫ్ కడప నగర అధ్యక్షులు అనిల్, 171 బూత్ ఇన్చార్జి విశ్వనాథ్, మరియు 26వ డివిజన్ టిడిపి ఆనంద్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా సహస్ర నామ సప్తాహపారాయణం.

## గౌరవ పారాయణ సభ్యులు- దేవాలయ దార్మిక సంస్థల సభ్యులందరికీ ఆహ్వానము.






**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** లోక కల్యాణార్థం బేతంచెర్ల పట్టణంలో గల పూదోట మఠం నందు, ఆగస్టు 6 వతేది గురువారం నుండి, ఆగస్టు 13 వతేది గురువారం వరకు, ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు,లలితా సహస్ర నామ పారాయణము జరుగును.ప్రతి రోజు రాత్రి 8 గంటలకు అమ్మవారికి సామూభుక మంగళ హారతి ఉంటుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్నూలు పట్టణ వాస్తవ్యురాలు శ్రీ మాతా సత్సంగ్ నిర్వాహకులు ప్రముఖ లలిత ఉపాసకురాలు శ్రీ దేవి అమ్మ గారిచే, 6 వతేది గురువారం ఉదయం 7 గంటలకు జ్యోతి ప్రజ్వలన గావించి, పూజా కార్యక్రమం ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమంలో పారాయణం చేయు వారికి భోజన సదుపాయం ఉంటుంది.కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని,వస్తు రూపేణా,ధన రూపేణా ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నామని శ్రీ పూదోట మఠం నిర్వాహకులు తెలిపారు. అలాగే ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించువారు --జివిఎస్ గుప్తా ఫోన్ నెంబర్- 94403 61801 కు, మరియు --బి. లక్ష్మీ నారాయణ- 92474 55151 అను ఫోన్ నెంబర్లకు, ఫోన్ పే చేయ వలసినదిగా కోరుతూ బుధవారం గుండా గోపాల్ ప్రకటన ద్వారా తెలియ జేశారు.

## " ప్రజలతో నడిచే నాయకుడికి -ప్రజలే అసలైన బలం!".

**"10 వరోజు బేతంచెర్ల పట్టణంలో 11 -12 వార్డులలో-- ఇంటింటికి తెలుగు దేశం.**

**పాల్గొన్న డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.**





**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం 10వ రోజు బేతంచర్ల పట్టణంలోని 11, 12వ వార్డుల పరిధిలోని సంజీవ నగర్, జంగాల పేట, సుబ్బారెడ్డి నగర్ ప్రాంతాలలో ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి, ప్రజలనుఆప్యాయంగాకలుసుకుని, వారిసమస్యలు,అవసరాలను తెలుసుకున్నారు.గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ,అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యేకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా,పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి,టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు భీమేశ్వర రెడ్డి,కూటమి నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# శ్రీశైలం జలాలపై రాయలసీమ హక్కు..

## పోతిరెడ్డిపాడు నుండి వెంటనే నీటిని విడుదల చేయాలి!






**విద్యుత్ ఉత్పత్తి పేరుతో దోపిడీ ఆపండి.. శ్రీశైలంలో 854 అడుగుల నీటిమట్టాన్ని కాపాడాలి!**

**రాయలసీమకు శాస్త్రీయ జల నిర్వహణ ఏది?**

**త్రాగునీటి సంక్షోభం, ఎండిపోతున్న పంటలు, పశువులను రక్షించండి!**

**నీటి విడుదలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతాంగ ఉద్యమం ఉధృతం చేస్తాం.**

**నంద్యాలలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఇరిగేషన్ ఇంజనీర్లకు ముఖ్యమంత్రి గారి పేరిట వ్రాసిన వినతిపత్రాలను అందచేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 5 ( నంది పత్రిక )** శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా జలాలను తక్షణమే విడుదల చేసి, రాయలసీమలో తాగునీటి ఎద్దడిని తీర్చడమే కాకుండా ఎండిపోతున్న ఆరుతడి పంటలను, పశుసంపదను రక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, యర్రం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసి కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్బీసీ పరిధిలోని ఆయకట్టు రైతులతో కలిసి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్, తెలుగుగంగ, కేసీ కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వినతిపత్రం అందజేశారు. గత వర్షాకాలంలో శ్రీశైలం రిజర్వాయర్‌కు 2,000 టీఎంసీలకు పైగా కృష్ణా జలాలు వచ్చినప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల జలాశయంలో 'క్యారీ ఓవర్' నిల్వలను సంరక్షించలేకపోయారని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగానే ఈ సంవత్సరం తీవ్రమైన తాగు, సాగునీటి సంక్షోభం ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం ఎగువన కర్ణాటక పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల వల్ల శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరుతోందని, ఈ తరుణంలో రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని వదలాలని అధికారలకు విజ్ఞప్తి చేశారు.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఎస్ఆర్బీసీ , కేసీ కెనాల్, తెలుగుగంగ, గాలేరు-నగరి ప్రాజెక్టులతో అనుసంధానమైన రిజర్వాయర్లు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, గ్రామీణ చెరువులకు తక్షణమే నీటిని విడుదల చేయాలని నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు వెంటనే నీటిని పంపింగ్ చేసి, దాని పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులను నింపే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టి త్రాగునీటి ఎద్దడిని నివారించాలని కోరారు.

**అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ..**

పులిచింతల, పట్టిసీమ ఎత్తిపోతల పథకాల వల్ల కృష్ణా డెల్టా అవసరాలను ప్రత్యామ్నాయ వనరుల ద్వారా తీర్చే అవకాశం ఏర్పడినందున, శ్రీశైలం జలాశయంపై పడే ఒత్తిడి తగ్గిందనీ, ఈ పరిస్థితిని రాయలసీమకు శాశ్వత ప్రయోజనంగా మలచి, శ్రీశైలంలో సంరక్షించే ప్రతి నీటి బొట్టునూ రాయలసీమ తాగు, సాగునీటి భద్రతకు వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రజల చట్టబద్ధమైన జలహక్కులను పరిరక్షిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేయాలని, లేనిపక్షంలో రైతాంగం తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిరైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు దామోదర్ రెడ్డి, తెలుగుగంగ పరిరక్షణ సమితి నాయకులు సదాశివరెడ్డి, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, బంగారు చిన్న కొండన్న, కృష్ణమోహన్ రెడ్డి, పెద్దన్న, భాస్కర్ రెడ్డి, బక్క వుశేని, పిట్టల మదార్ సాబ్, మహిపాల్ రెడ్డి, పట్నం రాముడు, శివరామిరెడ్డి మరియు తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






# జెడ్. హెచ్ డి సి భూముల్లో చల్లగిరిగల దళితులకు

## ప్రతి కుటుంబానికి 2ఎకరాలు పంపిణీ చేయాలి





**దశాబ్దాల కాలం ఎదురుచూస్తున్న దళితులకు భూములు దక్కకపోవడం సిగ్గుచేటు...**

**దళితులకు భూమి పంపిణీ పూర్తిస్థాయిలో జరపాలని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన... దీఖవీఖ-ఐనూూ నాయకులు**

**బద్వేల్ ఆగస్టు 5నంది పత్రిక :** పోరుమామిళ్ల మండలం చల్లగిరి గల గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు దళిత గ్రామాల ప్రజలకు ఎప్పుడో కొన్ని ఏళ్ల క్రితం జిల్లా హరిజన డెవలప్మెంట్ కార్పొరేషన్(ఽఱజ) భూములను పంపిణీ చేయగా ఆ భూములను దళితులు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని దాదాపు వీరికి లీజుపట్టాలు మాత్రమే ఉన్నాయని ప్రభుత్వం నేడు వాటిని రెగ్యులరైజ్ చేసి డీకేటి పట్టాలు మంజూరు చేస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమని అయితే ప్రతి లీజు పట్టాదారుడికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(దీఖవీఖ) దళిత హక్కుల పోరాట సమితి(ఐనూూ) సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పోరుమామిళ్ల తాసిల్దారు విజయ్ కుమార్ ని కలిసి వనితీ పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...... దశాబ్దాల కాలంగా దళితులకు భూములు లేక ఉన్న భూములకు సరైనటువంటి పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దాదాపు 40 సంవత్సరాల క్రితం జిల్లా హరిజన అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా కొంతమంది దళితులు భూములు పొందినప్పటికీ వాటికి లీజు పట్టాలు మాత్రమే ఉండటం వల్ల ప్రభుత్వం ఎలాంటి పథకాలకు నోచుకోలేదని కనీసం సబ్సిడీ ఎరువులు విత్తనాలు కూడా దళితులు చూడలేదని వారి భూముల పైన రుణాలు తెచ్చుకోవాలన్నా కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి క్రమంలో 2007 నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని 2011 ప్రాంతంలో ఆ గ్రామాల దళితులు దీక్షలు సైతం నిర్వహించారని అప్పటి కలెక్టర్ జయసురంజన్ దళితుల భూములకు హక్కులు దక్కులుపరిచే విధంగా ప్రయత్నాలు చేశారని అయినప్పటికీ కిందిస్థాయి అధికారులు సహకారం అందించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే నా చందంగా ఉండేదని ఇటీవల బద్వేల్ ఆర్డీవో గారి చొరవతో ఆ భూములకు రెగ్యులరైజ్ చేసి డి కె డి పట్టాలు మంజూరు చేస్తామని పోరుమామిళ్ల తాసిల్దార్ చెప్పడంతో నేడు ఆ గ్రామాల దళితులు ఈ ప్రజాసంఘాల నాయకులు ద్వారా కలసి వినతి పత్రం సమర్పించగా పోరుమామిళ్ల మండల తాసిల్దార్ విజయ్ కుమార్ గారు స్పందించి త్వరలోనే అక్కడ గ్రామసభ నిర్వహిస్తామని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మొదటి విడతగా లీజు పట్టాలు పొందిన వారికి డీకేటి పట్టాలు మంజూరు చేసి నిధులు భూమి ఉంటే ఇటీవల కాలంలో కొత్తగా పెళ్లయిన వారికి యువకులకు వారి కుటుంబాలకు కూడా పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయనకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు తక్షణమే ఈ అధికారులు స్పందించి ఆ గ్రామ దళితులకు న్యాయం చేయాలని వారు కోరారు తాసిల్దార్ కలిసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ దళిత హక్కుల పోరాట సమితి(ఐనూూ) ఏరియా అధ్యక్షులు మాగిపోవు ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు చేతి వృత్తిదారుల సమాఖ్య ఏరియా కార్యదర్శి కోడూరు కేశవ తదితరులు పాల్గొన్నారు

## రక్షణ రంగంలో హైదరాబాద్ వర్సిటీ అద్భుత ఆవిష్కరణ..

## 'హైదరాసీన్'కు భారత పేటెంట్!

భారత రక్షణ, అంతరిక్ష రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) కీలక ముందడుగు వేసింది. రాకెట్లు, క్షిపణులలో ఉపయోగించే ఘన ఇంధనం (సాలిడ్ రాకెట్ ప్రొపెల్లెంట్) కోసం 'హైదరాసీన్' (ఽఱజు=ూజజుచీజు) అనే సరికొత్త పాలిమర్ ఆధారిత పదార్థాన్ని విజయవంతంగా అభివృద్ధి చేసింది. ఈ ఆవిష్కరణకు భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ కూడా లభించింది. ఇది దేశీయంగా రక్షణ, అంతరిక్ష సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది.

హైదరాబాద్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన పరిశోధకుడు ముత్యాలనాయుడు గనివాడ, ప్రొఫెసర్ సౌరవ్ జానా, ప్రొఫెసర్ తుషార్ జానా బృందం ఈ నూతన పదార్థాన్ని అభివృద్ధి చేసింది.

దశాబ్ద కాలంగా బర్న్-రేట్ కేటలిస్ట్‌లపై చేస్తున్న పరిశోధనల ఫలితంగా, సుమారు నాలుగేళ్ల కృషితో ఈ 'హైదరాసీన్' రూపుదిద్దుకుంది. ఈ ఆవిష్కరణకు గాను జూలై 21న భారత పేటెంట్ కార్యాలయం నుంచి పేటెంట్ (నం. 596319) మంజూరైంది.

## మెగా డీఎస్సీ లో జరిగిన అవకతవకలు అక్రమాలపై విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో..




**నందిని ప్రతినిధి, ఆగస్టు 5, కడప జిల్లా.** కమలాపురం నియోజకవర్గం కార్యకర్తలు నిర్వహించిన సమావేశానికి హాజరైన వైయస్సార్ సిపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచం రెడ్డి నరేష్ రామాంజనేయులు రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా డీఎస్సీ అక్రమాలపై సమగ్ర సిబిఐ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఎన్నికల హామీ మేరకు ప్రతి ఉద్యోగి యువకుడికి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ బాధితులకు న్యాయం జరిగే వరకూ వైయస్సార్ సిపి వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు, ఈనెల 10న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించినట్లు ప్రకటించారు. యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేసి పార్టీ కార్యక్రమాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు

## కస్తూరీ బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినడోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను, డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కోట్ల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి,విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఆహారం వండుతున్న విధానం,శుభ్రత,విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం యొక్క రుచి మరియు నాణ్యతపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా,విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం,తాగునీరు అందించేందుకు అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే కోట్ల ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం,అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### - ప్రజా సంక్షేమం మా లక్ష్యం - ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**కొత్తపల్లి - నంది పత్రిక :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంట సంక్షేమమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు బుధవారం మండలంలోని జీ. వీరాపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటి లోను అభివృద్ధి సంక్షేమాన్ని లక్ష్యంగా పనిచేస్తుందన్నారు గత రెండేళ్లలో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించమన్నారు ప్రభుత్వం ఎదురుపడిన తర్వాత అవ్వదాతలకు పెన్షన్ పెంపు జరిగిందన్నారు శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యానికి కలిగించమన్నారు ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా 20 వేల రూపాయలను అందించమన్నారు తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం నిధులు విడుదల చేస్తామన్నారు అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు భోజన వసుదని కల్పించమన్నారు మా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు అలాగే ఇంటింటికి వెళ్లిన సమయంలో వారి సమస్యలను ఆప్యాయంగా తెలుసుకోవడంతో పాటు యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమైనప్పుడు పథకాలు రావడంతో ప్రజల్లో ప్రభుత్వంపై హర్షం వ్యక్తపరుస్తున్నారన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతులకు మరో ఎత్తిపోతల పథకం ఏర్పాటుపై, విఆర్ఎస్వి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకాలకు అనుసంధానం చేసేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు అబ్జర్వర్ వెంకట శివుడు, క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి, కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ మాజీ సర్పంచ్ సరస్వతి టిడిపి నాయకులు రామిరెడ్డి, నాగార్జున రెడ్డి, బుచ్చిరెడ్డి, జడ్డు వెంకటరెడ్డి, శివారెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, చంద్రారెడ్డి, రాము, జానకి రాముడు, భూషన్న తహసిల్దార్ ఉమారాణి డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, శర్మ, విద్యుత్ శాఖ ఏఈ హబీద్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ ఏపీవో విమలమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ, కుమారి పలు శాఖల అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్ఐసి లో ప్రభుత్వ వాటాల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం.

### దేశవ్యాప్త నిరసన ప్రదర్శన జయప్రదం.

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం

2026 ఆగస్టు 4, 5 తేదీలలో కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి లోని తన వాటాలలో 6.5% (ఆరున్నర శాతం) అమ్మడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అమీనా పర్వీన్ అన్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపు మేరకు జరిగిన నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడుతూ ఈ తాజా వాటాల అమ్మకం వల్ల ఎల్ఐసి లో ప్రభుత్వ వాటా 90 శాతానికి చేరుకుంటుందని అన్నారు. ఈ చర్యతో ప్రపంచ స్థాయి ఎల్ఐసి సంస్థను బలోపేతం చేయాలన్న బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు అర్థం అవుతుందని అన్నారు. సెబీ నిబంధనలను సాకుగా చూపుతున్న ప్రభుత్వం వాస్తవానికి తన ఆర్థికలోటును పూడ్చుకునేందుకే ఈ చర్యకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నేతలు వారిజ, రత్నకిషోర్, శ్రీకృష్ణ, శ్రీవాణి, పద్మజ, లీలాలక్ష్మి, రాజు, సాదక్, కుమార్, శశికళ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# చౌరస్తా రద్దీకి బైపాస్‌తో విముక్తి






### ఆటంకాలను అధిగమించి విజయవంతంగా పూర్తి రూ.1.55 కోట్లతో నూతన బైపాస్ రహదారి నిర్మాణం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే లక్ష్యంతో నూతన బైపాస్ రహదారిని నిర్మించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్, ఐపీఎస్‌తో కలిసి మంత్రి బైపాస్ రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే బుధవారపేట మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశామని, త్వరలో కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ వైపు నుంచి బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గం కల్పించేందుకు బళ్ళారి చౌరస్తాలోనిఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగంలో రూ.1.55 కోట్ల వ్యయంతో బైపాస్ రహదారిని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఏపీఎస్పీ 2వ బెటాలియన్ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని పేర్కొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ పూర్తి స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రహదారి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాల అభివృద్ధి అత్యవసరమని, ఈ బైపాస్ రహదారి అందుబాటులోకి రావడంతో చౌరస్తా కూడలిలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజల ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఇది తొలి కీలక అడుగు అని పేర్కొన్నారు. మంత్రి టీ.జీ. భరత్ చొరవతో పోలీసు శాఖ నుంచి అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని తెలిపారు. ఫిబ్రవరి నెలలో ప్రారంభమైన రహదారి నిర్మాణ పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంలో భాగంగా రెండు దుకాణాలను తొలగించి, వాటిని మరోచోట పునర్నిర్మించినట్లు తెలిపారు. అలాగే గోశాల, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సాధారణ నిధుల నుంచి రూ.69.50 లక్షలు వెచ్చించామని చెప్పారు. రహదారి, ఇరువైపులా డ్రైనేజీ కాలువ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.85 లక్షలు వెచ్చించినట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏపిఎస్పి బెటాలియన్ డిఎస్పీ మాహబూబ్ బాష, ఎస్ఈ రమణమూర్తి, ఏసిపి సిరిగిరి షబ్నం శాస్త్రి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ షాషవలి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువజన సంఘం నాయకులను దూషించిన సీఐ జయన్న ను సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై బైండవర్ కేసులు ఎత్తివేయాలి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** పత్తికొండలోశాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా బలవంతంగా అరెస్టు చేసి అక్రమంగా బైండోవర్ కేసు నమోదు చేసిన సీఐ జయన్న సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు అభి నాగరాజ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పత్తికొండ నియోజకవర్గానికి కేటాయించిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయకుండా స్థానిక ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు తన స్వార్థం కోసం ఎలాంటి రవాణా సౌకర్యాలు లేని మారుమూల గ్రామమైన కంబాలపాడుకు తరలించకపోవడానికి నిర సిస్తూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న నాయకులను సిఐ జయన్న దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా ఈడ్చడమే కాకుండా బూట్ కాల్ తో తంతా నట్టు దూషించడమే కాకుండా వారిని అరెస్టు చేసి అక్రమంగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని వారు మండిపడ్డారు సీఐ జయన్న ప్రజల కోసం పనిచేస్తున్నారా లేదా అధికార పార్టీ నాయకుల కోసం పని చేస్తున్నారా అని వారు ప్రశ్నించారు పత్తికొండ నియోజకవర్గం రెవిన్యూ డివిజన్ అయినప్పటికీ బీసీ జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు బీసీ హాస్టల్ లేకపోవడం బీసీలమని చెప్పుకుంటూ ఎమ్మెల్యేలుగా అధికారాన్ని చలాయిస్తున్న ఎమ్మెల్యే నిర్లక్ష్యం కాదా అని వారి ప్రశ్నించారు కంబాలపాడు గ్రామంలో ఇప్పటికే అంబేద్కర్ గురుకుల పాఠశాల, బీసీ, ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ ఉన్నప్పటికీ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను కూడా అక్కడికే తీసుకెళ్లడం పత్తికొండ ప్రజలకు అన్యాయం చేయడమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేస్తే పత్తికొండ తో పాటు తుగ్గలి మద్దికేర దేవనకొండ ఆలూరు ఆస్పరి అన్ని మండలాలకు అనుకూలంగా ఉంటుందని కాబట్టి స్థానిక ఎమ్మెల్యే ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని తప్ప తన సొంత ప్రయోజనాల కోసం కాదని వారు విమర్శించారు అధికారం ఉంది కదా అని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే విద్యార్థి యువజన సంఘం నాయకులను అరెస్టు చేయిస్తాం అక్రమ కేసులు పెడతామంటే విద్యాసంస్థలను ఉద్యమ నిలయాలుగా మార్చి అధికార మతం దించుతామని వారు హెచ్చరించారు, విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేయడమే కాకుండా సిఐ జయన్న ను సస్పెండ్ చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ గా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అఖిల్, శ్రీకాంతు, హుస్సేన్, కుమారు, కాసిం, సాయి, నాని, చిన్న, దేవా అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దిక్సూచి జయశంకర్



**నంది పత్రిక:** ఆధిపత్యశక్తులపై అతడు వీరభద్రుడు, ఆలోచనల అవసరాన్ని తెలిపిన నిబద్ధుడు, తెలంగాణ కనుగొన్న అతడు మరో బుద్ధుడు, అతడే ఆచార్య కొత్తపల్లి జయశంకర్ , తెలంగాణను స్వప్నించి, శాసించిన మహోపాధ్యుడు జయశంకర్ వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కన్నపేట గ్రామంలో లక్ష్మీ కాంతారావు, మహాలక్ష్మి దంపతులకు 1934 ఆగస్టు 6న జన్మించాడు. హనుమకొండ లోని మార్కజీ పాఠశాలలో ప్రాథమిక విద్య నేర్చాడు. హనుమకొండ న్యూ హైస్కూల్లో మాధ్యమిక వరకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్. ఎస్. సీ వరకు చదువుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బి.ఏ పూర్తి చేశాడు. బెనారస్ విశ్వవిద్యాలయం, అలీగడ్ విశ్వవిద్యాలయం నుండి పి.జి పూర్తి చేశాడు. జయశంకర్ సమస్యల పట్ల ఏ విధంగా స్పందించాలో, కానీ ఏ విధంగా ఉద్యమంగా తీర్చిదిద్దాలో నిరూపించే సంఘటన ఒకటి ఈయన విద్యాభ్యాస కాలంలో జరిగింది. అప్పట్లో వరంగల్ లో డిగ్రీ కళాశాల లేదు. డిగ్రీ చదవాలంటే హైదరాబాదుకు వెళ్లాలి. లెక్చరర్స్ ప్రొద్దు బలంతో డిగ్రీ కాలేజీ కావాలని విద్యార్థులు ఉద్యమించారు. అందులో మొదటి వరుసలో జయశంకర్ ఉన్నాడు. ఈ సంఘటన తర్వాత పదేళ్లకు డిగ్రీ కాలేజీ, 30 ఏళ్లకు యూనివర్సిటీ వచ్చింది. ఏదైతే డిగ్రీ కాలేజీ యూనివర్సిటీ కోసం ఉద్యమం చేసిండో అదే యూనివర్సిటీకి ఆచార్య జయశంకర్ వైస్ ఛాన్సలర్ అయ్యాడు. 1960లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టడం ద్వారా ఉద్యోగ జీవితం మొదలైంది. హనుమకొండలో ఉపాధ్యాయుడిగా నియామకమై, లెక్చరర్ గా ఆదిలాబాద్ కు పోయాడు. 1975-79 వరకు సీ కె ఎం కళాశాల ప్రిన్సిపల్ గా, బోర్డు మెంబర్ సేవలందించాడు. 1982-91 వరకు సీఫెల్ రిజిస్టర్ గా పని చేశాడు. 1991-94 వరకు కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా పనిచేశాడు. ఇవే కాక వివిధ ప్రభుత్వం ఉద్యోగాల్లో సంఘాల పదవుల్లో పనిచేసి తనదైన ముద్ర వేశాడు. ఇన్ని పదవుల్లో పనిచేసిన నాకు సీ. కె ఎం. కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేయడం ఎక్కువ తృప్తినిచ్చింది అని స్వయంగా అన్నాడు. మూడు దశలుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ కీలక పాత్ర పోషించాడు. 1952 లో ఇంటర్మీడియట్ విద్యార్థిగా తెలంగాణకు జై కొట్టి తరగతులను బహిష్కరించాడు. వరంగల్లో మొదలైన ఉద్యమం హైదరాబాద్ కేంద్రీకృతమైంది. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనకు ఎలాంటి వ్యూహాలు రచించారు జయశంకర్ కు తెలుసు. తెలంగాణ ఉద్యమానికి మూడు దశలు ఉన్నాయి. మొదటిది భావజాల వ్యాప్తి. అది జరిగింది. రెండవది ఆందోళన కార్యక్రమం. అది కొనసాగుతున్నది. ఇక మిగిలింది రాజకీయ ప్రక్రియ అది జరగాల్సి ఉంది. దానిని పూర్తి చేయడమే ఉద్యమ కర్తవ్యం కావాలి. దానికి రాజకీయ చిత్తశుద్ధి అవసరము ఇప్పుడున్న రాజకీయ నాయకత్వం ఆ పని పూర్తి చేస్తుందని అని నేను నమ్ముతున్నాను, అని అన్నాడు. మూడు దశలో కూడా జయశంకర్ మాత్రం మరువలేనిది. అందుకే అతడు తెలంగాణ సిద్ధాంతకర్త. మొదటిది తెలంగాణ భావజాల వ్యాప్తి. అది ప్రజలలో చొచ్చుక పోయిందో జయశంకర్ ఒక రోజు ఇట్లు చెప్పిండు. “ఎందుకమ్మా తెలంగాణ అంటే? సార్ తెలంగాణ వస్తే మా పొలాలకు నీళ్లు వస్తాయి, మా పోరగాళ్ళు కొలువులు వస్తాయి. అనే భావన వారికి కలిగింది “ చదువురాని ఆడవాళు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకున్నాడు. జయశంకర్ విద్యార్థి, సంఘ నాయకుడు గొప్ప పరిపాలనాదక్షుడు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యశురుడు. తెలంగాణ కోసం తెలంగాణ రాజకీయ నాయకులకు తన సహకారం అందించాడు. చెన్న రెడ్డి నుండి చంద్రశేఖర్ రావు వరకు ప్రతి ఒక్కరి రాజకీయ పార్టీకి తన మేదో శ్రమను ధరపోశాడు. అయన ఆశిన్నట్లే చివరగా రాజకీయ ప్రకీయతో నే తెలంగాణ వచ్చింది. అందరిని తన మార్గంలో నడిపించాడు. అందుకే అతడు మార్గదర్శి. తెలంగాణకు చిరునామా, తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ .ఆగస్టు 6 ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా. రచయిత దేవులపల్లి రమేశ్ నంగునూర్, సిద్దిపేట,

### పేద ముస్లిం సోదరులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం :: ఇన్సాఫ్ నగర అధ్యక్ష కార్యదర్శి దొడ్డిపాడు భాష,అన్వర్ భాష




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ ఇన్సాఫ్ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు దొడ్డిపాడు భాష అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంలో నగర కార్యదర్శి ఎస్ అన్వర్ భాష మరియు సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న పేద ముస్లిం సోదరులకు ఆర్థికంగా వాళ్ళ ఎదుగుదలకు ఎక్కడ కూడా కృషి చేసినట్లు కనపడడం లేదని వేలాదిమంది ముస్లింలు రెండు పూటల తిండి తినడానికి ఇబ్బందిగా ఉండి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారి పిల్లలు చదువుకోవడానికి కూడా నోచుకోవడం లేదని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకు వస్తామని పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామన్నారు ఇప్పటిదాకా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఒక సెంటు స్థలం ఇచ్చిన దాఖలాలు కనపడడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీల అన్నిటిని అమలు చేయాలని లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ముస్లిం సోదరులందరిని చైతన్యవంతం చేసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి . శ్రీనివాసరావు ఇన్సాఫ్ నగర ఉపాధ్యక్షులు గౌండ మున్నా సహాయ కార్యదర్శి రబియా గౌండ చాంద్ బాషా ఇమ్రాన్ బేగం ఖాజాబీ మహబూబ్ బాషా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఆర్. కొంతలపాడు గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం“ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు,జిల్లా టీడీపీ మహిళా జనరల్ సెక్రటరీ పద్మ,జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ అథారిటీ మెంబెర్ రామాంజనేయులు,ఐటీడీపి అధ్యక్షుడు బోయ కృష్ణ,కర్నూలు పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బోగిని నాగేంద్ర,స్థానిక టీడీపీ నాయకులు శివారెడ్డి, సర్పంచ్ గిడ్డయ్య,ఉప సర్పంచ్ గిడ్డయ్య, ముని రెడ్డి, లోక రెడ్డి, మద్దిలేటీ, మహానంది,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, స్థానిక నాయకులు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా ఘనంగా జన్మదిన వేడుకలు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు టి.జి. భరత్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో కర్నూలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు పంచుకుంటూ మంత్రి టి.జి. భరత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో మంత్రి టి.జి. భరత్ మరింత విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఇందుకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి, భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాకింక్షారు. ఈ కార్యక్రమంలో అక్షయ కుమారి, వి. రాజశేఖర్ రెడ్డి, ధరూర్ జేంస్, కురువ వెంకటరాముడు, సత్రం రామకృష్ణుడు, గుడిసె రామకృష్ణ, కె. చంద్రకాంత్, కుంపటి కృష్ణుడు, పి. హనుమంతరావు చౌదరి, టీ.ఎన్.టీ.యూ.సీ నరసింహులు, రెడ్డిపోగు బజారి, బొగ్గుల ప్రవీణ్, ఆర్. బాబు రావు, ప్రవీణ్, హరి, షేక్షా తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా జైలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు దొడ్డా అంజి రెడ్డి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కారాగారంలో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే బుసినె వీరుపాక్షి ని, అలాగే కర్నూలు జిల్లా సబ్‌జైలులో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు నరేంద్ర, షాకీర్ ని పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు దొడ్డా అంజి రెడ్డి ములాఖాత్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పిన దొడ్డా అంజి రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని ఎలాంటి నిర్బంధాలు అడ్డుకోలేవని స్పష్టం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు రాజ్యాంగం, చట్టాల ప్రకారం నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగేంద్ర బాబు, కర్నూలు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు మధుశేఖర్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, కర్నూలు నగర అధ్యక్షుడు అశోక్, కోడుమూరు అధ్యక్షుడు గిరి, ఎమ్మిగనూరు అధ్యక్షుడు నాయక్ యండి షరీఫ్, మంత్రాలయం అధ్యక్షుడు గౌతమ్, పత్తికొండ అధ్యక్షుడు ఆరిఫ్, ఆలూరు అధ్యక్షుడు మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణం కు ప్రాధాన్యత:





## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 5నంది పత్రిక** నగరంలో అంతర్గత రోడ్ల నిర్మాణం కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వాహనదారులు, పాదచారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ ప్రయాణాన్ని సాఫీగా సాగేలా చూస్తున్నట్లు ఆయన చెప్పారు. నగరంలో కోటి రెండు లక్షల ఎనభై వేలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. పెద్దకాపు లే అవుట్ లో 47.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. అలాగే లక్ష్మీపురం సర్కిల్ లో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాయల్ నగర్ లో 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. కొత్తగా రోడ్లు వేయడంతో పాటు గుంతలు లేకుండా రోడ్లు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు ప్రాధాన్యత క్రమంలో వేస్తున్నట్లు ఆయన చెప్పారు. రోడ్లు నిర్మాణమే కాకుండా డ్రైన్ల లీకేజీలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలిపేందుకు మూడు షిఫ్ట్ లలో కార్మికులు పని చేసేలా చూడటమే కాకుండా యంత్రాలను పెంచనున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు ముందుకు తీసుకెళ్లుతున్నారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎస్.కే.బాబు, అన్నా అనిత, టిడిపి అధ్యక్షులు జె బి శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, మహేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయాలని

# చెవిలో పూలు పెట్టుకొని మోకాళ్ళ మీద ధర్నా






**కానిస్టేబుల్ అభ్యర్థులకు చెవిలో పువ్వులు**
**పెడుతూ రోజుకు ఒక మాట**
**మారుస్తున్న హోమ్ మినిస్టర్**
**పోలీస్ శాఖలో ఉన్న 11,639 పోస్టులను**
**భర్తీ చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలి**
**ఏడు సంవత్సరాల నుంచి నోటిఫికేషన్**
**లేనందున అర్హత వయస్సును 35కు పెంచాలి.**

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 05 . (నంది పత్రిక ):**స్థానిక నంద్యాల పట్టణంలో ఉన్న కలెక్టర్ ఆఫీస్ వద్ద కానిస్టేబుల్ అభ్యర్థులను పోలీస్ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అదేవిధంగా నే అధికారికంగా ప్రకటించిన పోస్టును భర్తీ చేయాలని అదేవిధంగా మాకొద్దు 2500 పోస్టులు మాకు కావాలి 11,639 పోస్టులు అంటూ చెవిలో పువ్వులు పెట్టుకొని మోకాళ్ల మీద కూర్చుని ధర్నా చేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వహణలో గత 7 సంవత్సరాలకు కేవలం 6500 నోటిఫికేషన్ ఇవ్వడం చేసిన కొత్త కేసుల్లో అనిశ్చితిని దాదాపు 4 సంవత్సరాలు పట్టు చేయడం జరిగింది. దీనివల్ల చాలా మంది అభ్యర్థులకు వయస్సు అయిపోయి పోలీసు అవ్వాలనే కల కలగానే మిగిలిపోయాయి. ప్రస్తుతం మన ప్రభుత్వం 19,999 ఖాళీలు ఉన్నాయని అసెంబ్లీలో ప్రకటించింది. అయితే వెంటనే ప్రకటన చేయడం జరిగింది. కానీ 11,639 పోస్టులకు అర్విక్షణ అనుమతిని జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం మన ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లో ప్రకటించారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పోలీసు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం మా జీవితాలు నాశనం అయ్యాయి. అందుకే పోలీసు నోటిఫికేషన్ మాకు ఇవ్వండి. పూర్తి స్థాయిలో పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా పోలీసు నోటిఫికేషన్ ఇవ్వాలి. మన ప్రభుత్వం ఏటా ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని మాట ఇచ్చిన నేపథ్యంలో, మన ప్రభుత్వం ముందు ప్రభుత్వం అయిన ప్రతి మాట ప్రకారం 11,639 పోస్టులతో లక్ష్యంగా పోలీసు నోటిఫికేషన్ ఇవ్వాలి. అలాగే నోటిఫికేషన్ లేక అభ్యర్థుల వయస్సు కోల్పోతున్నందున అర్హత వయస్సును 35 సంవత్సరాలకు పెంచి, వయస్సును జనరలైజేషన్ పరిగణలోకి తీసుకుని చేసే అభ్యర్థులకు మన ప్రభుత్వం న్యాయం చేయాలని తమగిరి కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అభ్యర్థులు జి.యాకోబ్,జి.అజరుద్దీన్ నారాయణ స్వామి,వినయ్ కుమార్,సుమంత్,ఓబయ్య, రాజేష్,నరేంద్ర,కృష్ణుడు, తేజ,భరత్,అంజి,యాకోబు,అజారుద్దీన్,నారాయణ,సురేష్,సాంఖ,అభిలాష్,అశోక్,పవన్,వినయ్,రాజశేఖర్,అశోక్,మనోజ్,మధు కృష్ణ,పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ దిశగా కర్నూలు అభివృద్ధి..





**రాష్ట్ర మంత్రి టీజీ భరత్**
**..ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు**
**ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం**
**కర్నూలు నగరంలో ఘనంగా మంత్రి**
**టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలును అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు కర్నూలులో ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన దేవాదాయశాఖ గోశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారపేటలో స్థానిక నాయకులు అబ్బాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

**ఎస్.ఏ.పీ క్యాంపు రోడ్డు ప్రారంభం..**

బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు ఎస్.ఏ.పీ క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ వైపు మళ్లించేందుకు నూతనంగా ఏర్పాటుచేసిన రోడ్డును మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. శిలాఫలాకాన్ని ఆవిష్కరించి అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని స్మాట్ సిటీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోటిన్నర రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన బర్త్డే వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయన అభిమానులు తరలివచ్చి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి టీజీ భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో 2 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ మొక్కలు నాటారు. అనంతరం కంటి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సిటీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం చల్లా కంపౌండ్‌లో ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

## పత్తికొండలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి.

**విద్యార్థి, యువజన నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సీ.ఐ. జయన్న పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలో ఏర్పాటు చేయడానికి నూతనంగా మంజూరైన జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వారి సొంత గ్రామము కంబాలపాడు కు తరలించకపోవడాన్ని నిరసిస్తూ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ లోనే చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల సౌలభ్యం కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ .. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా పత్తికొండ నాలుగు స్తంభాల కూడలి నందు ఆందోళన చేస్తున్న విద్యార్థి,యువజన సంఘాల నాయకులు అనిమేషు, ఉపేంద్ర చారి పెద్దయ్య తదితరుల పట్ల సి.ఐ.జయన్న దురుసు ప్రవర్తనను, విద్యార్థులపై అక్రమం బైండోవర్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే విద్యార్థులపై పెట్టినటువంటి అక్రమ కేసును ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై జరిగే పోరాటాల పట్ల, ఉద్యమకారుల పట్ల పోలీసులు అత్యుత్సాహంతో ప్రశ్నించే వారి గొంతు నొక్కడానికి, అణచివేయడానికి అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు లోబడి పనిచేయాలనేది గుర్తించాలని, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పట్ల దురుసుగా ప్రవర్తించిన సీ.ఐ జయన్న పై పోలీసు ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## న్యాయవాదుల రక్షణ బిల్లు ముసాయిదా రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

**న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం- మంత్రి ఫరూక్ స్పష్టీకరణ**



**అమరావతి, ఆగస్టు05. నంది పత్రిక:**ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ -2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది. ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగం తో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యాచరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి సూచన చేసినట్లు మంత్రి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకొని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి తెలిపారు.న్యాయవాదు ల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.

## నంద్యాలలో ప్రశాంతంగా జరిగిన బంద్ : ఏబీవీపీ




**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 05 . (నంది పత్రిక ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్ ను, విద్యారంగ సమస్యల పరిష్కారాలు కోరుతూ, జిల్లాకు ఒకటి చొప్పున ఉన్నటువంటి పాలిటెక్నిక్ కళాశాలను, ఇంజనీరింగ్ కళాశాలుగా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ, రాష్ట్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహాలను పక్కా భవనాల నిర్మించి, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంధుకు పిలుపునివ్వడం జరిగింది. నంద్యాల నగరంలో అన్ని కళాశాలలో స్వచ్ఛందంగా సెలవును ప్రకటించి, బందుకు మద్దతుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చైతన్య, నరేష్, సాయి, కేదార్నాథ్, నంద్యాల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసింహ, నంద్యాల నగర కన్వీనర్ మహేష్ నాయుడు పలువురు పాల్గొని బందున విజయవంతం చేశారు.

## విద్యార్థులకు,తల్లిదండ్రులకు పాటలతో కూడిన ఆటలు.

**..మధురమైన జీవితాన్ని ఆస్వాదించాం.**

**...తల్లిదండ్రులతో ఆటలు ఆడటం సంతోషాన్ని అందించాయి.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 5 ( నంది పత్రిక )** సమాజంలో ఉరుకు పరుగుల జీవితంలో తల్లిదండ్రులు,విద్యార్థులు విలువైన సంతోషాన్ని దూరం చేసుకుంటున్నారు.విద్యార్థులు మార్కుల వేటలో ఆటపాటలు మరచిపోయారు.తల్లిదండ్రులు వ్యాపారాలు, ఉద్యోగాల బిజీతో పిల్లలతో సరదాగా గడిపే సమయం కు దూరం అవుతున్నారు. విద్యార్థుల విలువ తల్లిదండ్రులకు తల్లిదండ్రుల విలువ విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశం తో నంద్యాల క్రాంతి నగర్ లో శ్రీ శాంతినికేతన్ సీ.బీ.ఎస్.ఈ. విద్యాసంస్థల లో బాండ్ అండ్ బియాండ్" ఏ పేరెంట్ చైల్డ్ ప్లే ఫెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి తమ పిల్లలతో పాటు ఆడుకునే అవకాశం కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కార్యక్రమంలో పాల్గొని సరదాగా ఆడుతూ పాడుతూ సమయాన్ని గడపడం జరిగింది. నేటి హడావిడి జీవితంలో తల్లిదండ్రులుగా తాము తమ పిల్లలకు అందించాల్సినటువంటి ఆహ్లాదాన్ని, అనురాగాన్ని కోల్పోతున్నామనే విషయం విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల నుంచి ఎంతటి అనురాగాన్ని, ఆప్యాయతను కోల్పోతున్నాము పరస్పరం అవగాహన చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాటలతో కూడిన ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ రమ్య రెడ్డి పాల్గొని తల్లిదండ్రులను విద్యార్థులను ఉత్సాహపరచడం జరిగింది. కార్యక్రమంలో రమ్య రెడ్డి మాట్లాడుతూ నేటి ఉరుకు పరుగుల జీవితంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో మధురమైన జీవితాన్ని కోల్పోతున్నాం అనే విషయాన్ని అర్థం చేసుకోవాలని, ప్రతి తల్లి ప్రతి తండ్రి తమ బిడ్డలకు అవసరమైన అనురాగాన్ని, ఆహ్లాదాన్ని, ఆప్యాయతను అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధికి చిరునామా.





## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం.

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 5 ( నంది పత్రిక )** తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పడకలు అందిస్తామని రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్.ఎం.డి.ఫయాజ్ పేర్కొన్నారు.25వ వార్డులో రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.నంద్యాల పట్టణంలోని 25వ వార్డు టీచర్స్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో లిరాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఇంటింటికీ పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించిన ఫయాజ్ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్యం, శానిటేషన్, తాగునీటి వంటి స్థానిక సమస్యలపై మున్సిపల్ అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలపై ఆరా తీసి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ, లిఎమ్మెల్యే, మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నాయకత్వంలో నంద్యాల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఫయాజ్ ప్రత్యేక చొరవ తీసుకోవడాన్ని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇన్‌చార్జ్ వేద సాయినాథ్, విజయ గౌరీ యాదవ్, బూత్ ఇన్‌చార్జిలు ప్రసాద్, సుబ్బయ్య, చాంద్ భాషా, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, వబైరెడ్డి శంకరమ్మ, సౌభాగ్య, సముద్రాల పావని, పద్మ, నాగరత్నమ్మ, వాహీదా, ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, రెడ్డి గారి లక్ష్మీదేవి, సాయిబాబా నగర్, టీచర్స్ కాలనీ తెలుగుదేశం పార్టీ మహిళలు, అలాగే చల్ల గోపాల్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, నందా యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్ యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే ధ్యేయం

## 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 5 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ లో ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే తెలుగుదేశం పార్టీ యూనిట్ కార్యకర్తల సమావేశం ఉత్సాహ వాతావరణంలో జరిగింది.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, నంద్యాల ఎమ్మెల్యే,రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు .ఫరూక్,వారి కుమారులు .ఫిరోజ్,.ఫయాజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతినెల బుధవారం రోజున వార్డు పరిధిలో నిర్వహించే ఈ సమీక్షలో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు.అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సమస్యల పరిస్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. అదేవిధాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మన వార్డులో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయ్యాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 150 ఏళ్ల చరిత్ర నేలమట్టం: వెలుగోడులో కుప్పకూలిన పురాతన వేపచెట్టు

## రాత్రి వేళ కావడంతో తప్పిన భారీ ప్రాణనష్టం ఊపిరిపీల్చుకున్న స్థానికులు





**వెలుగోడు ఆగస్టు 05 (నంది పత్రిక):** మండల కేంద్రమైన వెలుగోడు పట్టణంలో శతాబ్దాల నాటి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఒక చారిత్రాత్మక వేపచెట్టు మంగళవారం అర్ధరాత్రి నేలకొరిగింది. స్థానిక అరుగుల వద్ద దాదాపు 150 ఏళ్లుగా నీడనిస్తూ ఉన్న ఈ పురాతన చెట్టు, అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులు, భారీ వర్ష ధాటికి వేళ్లతో సహా ఒక్కసారిగా విరిగిపడింది.

**కార్మికులకు, రైతులకు నిత్య అడ్డా పగలైతే ఊహించని విపత్తు:**ఈ అరుగుల ప్రాంతం స్థానికంగా అత్యంత రద్దీగా ఉండే ముఖ్య కూడలి. ప్రతిరోజూ పనుల కోసం వచ్చే రైతులు, రైతు కూలీలు, తాపీ పనివారు, ఇతర శ్రమజీవులందరికీ ఇది ప్రధాన అడ్డాగా నిలుస్తోంది. నిత్యం ఉదయం నుండి రాత్రి వరకు వందలాది మంది కార్మికులు, స్థానికులు ఇక్కడ కూర్చుని కాలాక్షేపం చేయడమే కాకుండా, చెట్టు నీడన పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. ఒకవేళ ఈ ఘటన పగటిపూట జరిగి ఉంటే తీవ్ర స్థాయిలో ప్రాణనష్టం సంభవించడంతో పాటు వాహనాలు నుజ్జునుజ్జయి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగి ఉండేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు.

**రాత్రి వేళ కావడంతో తప్పిన ముప్పు:** చెట్టు కూలిపోయిన సమయం అర్ధరాత్రి కావడం స్థానికులకు పెద్ద ఊరటనిచ్చింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ సంచరించకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పెద్ద ప్రమాదం తప్పడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

**అంజుమన్ కమిటీ తక్షణ చర్యలు:**సమాచారం అందుకున్న వెంటనే అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్షణమే చెట్టును తొలగింపజేశారు. అంతేకాకుండా, పక్కనే ఉన్న రెండో అరుగు మీద ఉన్న మరొక అతి పురాతన వేపచెట్టు కూడా బలహీనపడి పడిపోయే ప్రమాదం ఉందన్న అనుమానంతో, ముందుజాగ్రత్త చర్యగా దానిని కూడా తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురాతన చెట్ల స్థానంలో త్వరలోనే నూతన మొక్కలను నాటి పరిరక్షిస్తామని స్పష్టం చేశారు.



# జీడిగా సాగుతూ లాభాలు ఎన్నో!



**బండి ఆత్మకూరు నంది పత్రిక నంది పత్రిక ఆగస్టు 5** :బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఈర్నపాడు, మణికంఠపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, చౌడు భూములు తక్కువ సారవంతమైన భూములను పచ్చిరొట్ట ఎరువుల సాగుతో స్వయంగా సారవంతంగా మార్చుకోవచ్చని తెలిపారు. పంట భూముల్లో జీలుగు విత్తనాలు వేసిన 25 నుండి 30 రోజుల్లోనే పంటలు కలయదున్ని ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ దుక్కిలో చల్లి మొక్కల అవశేషాలు త్వరగా కుళ్ళి నాణ్యమైన మారుతుందని అన్నారు. పచ్చిరొట్ట ఎరువుల ద్వారా నేల భౌతిక రసాయన జీవ లక్షణాలను వృద్ధి చెందుతాయి నీటినిలువ సామర్థ్యం పెంచడమే కాకుండా తక్కువ ఖర్చుతో సేంద్రియ పదార్థాన్ని అందిస్తుంది. జీలుగా మొక్కల వేళ్ళల్లో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉండడం వల్ల నేలకు సహజ మిత్రులైన వానపాముల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. క్యాల్షియం వంటి అవసరమైన సూక్ష్మ పోషకాలను పంటకు లభిస్తాయని ఏఓ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర పథకంతో పప్పు దినుసుల విస్తీర్ణం మరియు ఉత్పత్తి పెరుగుతుందని ఏఓ తెలిపారు. వెటర్నరీ డాక్టర్ జోష్ణ దేవి మాట్లాడుతూ రైతులు పాడి మేత కొరకు స్వయంగా బహు వార్షిక పశుగ్రాసాలను సాగు చేసుకోవాలని , బోరు బావులు కలిగిన పాడి రైతులు సిహెచ్ 1 జొన్న



నేపియర్ గడ్డి44 సూపర్ నేపియర్ వంటి గడ్డి జాతుల పశు గ్రాసాలు సాగు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య నాంకీ బాయ్ వెటర్నరీ అసిస్టెంట్ సమీరా పలువురు రైతులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నంది పత్రిక** స్వాతంత్ర్య స్ఫూర్తి ఉట్టి పడేలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మల్లికార్జునుడుతో కలిసి అధికారులతో సమావేశమై 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 15 న స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరేడ్ నిర్వహణ, ముఖ్య అతిథుల రాకపోకలు, వేదిక ఏర్పాటు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరం, అగ్నిమాపక, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల పాల్గొనడం, వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లు తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసే విశిష్ట అతిథులకు తగిన గౌరవం కల్పించేలా ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలను ఆకట్టుకునేలా ఆకర్షణీయమైన శకటాలను, ప్రభుత్వ ప్రగతిని స్పష్టంగా చాటి చెప్పేలా వివిధ స్టాళ్లను, దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందిని గుర్తించి ప్రశంసా పత్రాలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీ మురళి, మున్సిపల్ కమిషనర్ శ్రీ భవానీ ప్రసాద్, సిపిఓ శ్రీ హాజరత్తయ్య, పిడి డిఆర్డిఏ డా రాజ్యలక్ష్మి, డ్వామా పిడి శ్రీ ఆదిశేషా రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి శ్రీ హరి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 340దీ సర్వీస్ రోడ్డు కాలువల్లో చెత్త-- నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై ఉక్కుపాదం ఎప్పుడు?.



**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని జాతీయ రహదారి 340దీ సర్వీస్ రోడ్డు వెంబడి ఉన్న కాలువలు రోజురోజుకు చెత్తకుప్పలుగ మారు తున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.కొన్ని టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు,హోటళ్లు,కిరాణా దుకాణాలనుంచి వెలువడుతున్న ఘన, ద్రవ వ్యర్థాలను నేరుగా కాలువల్లో వేస్తున్నారనే ఆరోపణలు స్థానికులు అనుకుంటున్నారు.వినియోగించిన టీ ఆకులు, ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, ఆహార అవశేషాలు, పాత్రలు కడిగిన మురుగు నీరు వంటి వ్యర్థాలు కాలువల్లో పేరుకు పోవడంతో, దుర్వాసన వెదజల్లడమే కాకుండా, దోమలు,ఈగలు,ఎలుకలు, విషపూరిత కీటకాలు,పాములకు ఆశ్రయంగా మారుతున్నాయని స్థానికులుచెబుతున్నారు.వర్షాకాలంలో ఈ చెత్త మరింత పేరుకుపోయి, మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వ్యాపార సంస్థలు ఆహార భద్రత,పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,వాణిజ్య గ్యాస్ వినియోగానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అనే అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.అవసరమైన లైసెన్సులు,ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు,పరిశుభ్రతా నియమాలు అమలవుతున్నాయా అనే విషయాన్ని కూడా అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, కాలువల్లో పేరుకు పోతున్న చెత్త కారణంగా, విషసర్పాల సంచారం పెరిగిందనే భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల ఇదే ప్రాంతంలో పాము కాటు ఘటనలో క్రిష్టం మధు కుమార్ అను వ్యక్తి మృతి చెందిన నేపథ్యంలో, పారిశుద్ధ్య నిర్వహణపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. ఆ ఘటనకు కాలువల పరిస్థితికి ప్రత్యక్ష సంబంధం ఉందా అనే అంశాన్ని సంబంధిత అధికారులు విచారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నారు.ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్న స్థానికుల నుంచి వినిపిస్తోంది. గ్రామ పంచాయతీ, ఫుడ్ సేఫ్టీ శాఖ,రెవెన్యూ, జాతీయ రహదారి నిర్వహణ సంస్థలు,కాలుష్య నియంత్రణ మండలి,పోలీసు శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టి, సర్వీస్ రోడ్డు కాలువలను ఆక్రమించి లేదా చెత్త పారవేసి కాలుష్యానికి కారణ మవుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కాలువలను వెంటనే శుభ్రపరచి,చెత్త పార వేయకుండా, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి,నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆపద సమయాలలో రక్షణగా శక్తి యాప్

**మహానంది,ఆగస్టు 05 (నంది పత్రిక):-** ప్రతి మహిళ తమ ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందవచ్చని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో అంగన్వాడీ టీచర్లు,మహిళలకు శక్తి యాప్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, 100,112, 1098,1930,మైనర్ల డ్రైవింగ్, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలు,అపరిచితుల పట్ల జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏమైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత వారి తల్లిదండ్రులదే అన్నారు.ఆపద సమయంలో ఉంటే 100, 112 నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారన్నారు. మహిళలు,చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని,ఎవరిని నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు ,జీయంఎస్కే ఉమా మహేశ్వరి,పాల్గొన్నారు.




# సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న 9 మంది కానిస్టేబుళ్లకు జశ్రీ మరియు రాశ్రీ గారి ఘన వీడ్కోలు మరియు అభినందనలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న తొమ్మిది మంది పోలీస్ కానిస్టేబుళ్లకు ఘన సన్మానం నిర్వహించి, అభినందన పూర్వక వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. రాము మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ విధుల్లో నిబద్ధత ప్రదర్శిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఇంతకాలం ఈ ప్రాంతంలో వారు అందించిన నిస్వార్థ సేవలను తోటి సిబ్బంది, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో వారు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధించాలని, మరింత మంచి పదోన్నతులు పొందాలని మనసారా ఆకాంక్షించారు. మరోవైపు, ఒకేసారి తొమ్మిది మంది సిబ్బంది బదిలీ కావడంపై స్థానిక ప్రజలలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఒకేసారి తొమ్మిది మంది కానిస్టేబుళ్లు రిలీవ్ కావడం, హఠాత్తుగా సిబ్బంది కొరత ఏర్పడటం వల్ల ప్రజలు కొంత అయోమయానికి గురవుతున్నారు. ఈ భారీ సిబ్బంది కొరత కారణంగా నిత్య విధులు, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, త్వరితగతిన కొత్త సిబ్బందిని శిరివెళ్ళ సర్కిల్ స్టేషన్ కు కేటాయించాలని పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ఉన్నతాధికారులు అత్యవసరంగా పరిగణించాలని స్థానికులు కోరుతున్నారు.

# కేవలం గంట వ్యవధిలో తప్పిపోయిన బాలురులను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన నంద్యాల జిల్లా పోలీసులు...





**ఆర్టీజీఎస్ ఏఐ 360 కెమెరాల సాంకేతిక పరిజ్ఞానంతో బాలురు గుర్తింపు మహానంది పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**మహానంది ఆగస్టు 05 (నంది పత్రిక):–** నంద్యాల జిల్లా మహానంది పోలీసులు తప్పిపోయిన ఇద్దరు బాలురను చాకచక్యంగా గాలించి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు.మహానంది పోలీస్ స్టేషన్ లో ఎస్పీ సునీల్ షోరాణ్, ఏఎస్పీ సుస్మిత మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆర్టీజీఎస్ ఏఐ 360 కెమెరాల సాంకేతిక పరిజ్ఞానంతో తప్పిపోయిన ఇద్దరు బాలురును గుర్తించి వారి తల్లిదండ్రులకు మహానంది పోలీసులు క్షేమంగా అప్పగించారన్నారు.మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన గోగుల వెంకటేశ్వర్లు కుమారుడు జగదీష్ (12) తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్నారన్నారు.మరియు పల్లపు నాగేంద్రుడు కుమారుడు సుధీర్ (10), ఇదే పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నారన్నారు.ఇద్దరు బాలురు కలిసి సాయంత్రం 06:00 గంటల నుంచి కనపడటం లేదు అని, ఎక్కడికి వెళ్ళినారో తెలియడం లేదు అని మంగళవారం రాత్రి 09:53 గంటలకు 112 ఫోన్ నంబరు ఫోన్ చేసి చెప్పారన్నారు.నంద్యాల సబ్–డివిజన్ ఏఎస్పి స్వీయ పర్యవేక్షణలో నంద్యాల రూరల్ సర్కిల్ సీఐ బి.శ్రీనివాసులు రెడ్డి,మహానంది, బండి ఆత్మకూరు, గోస్పాడు ఎస్ ఐ లు మరియు వారి సిబ్బందితో నాలుగు బృందాలుగా విడిపోయి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారన్నారు.నంద్యాల లోని శ్రీనివాస సెంటర్, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ లలో తప్పిపోయిన పిల్లలకోసం వెతకటం జరిగిందన్నారు.అదే సమయంలో తప్పిపోయిన ఇద్దరి బాలుర ఫోటోలను సీసీటీవీ 360 యాప్ నందు అప్లోడు చేసి పరిశీలించగా నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న నందు సీసీటీవీ కెమెరాలో రాత్రి 07:39 గంటలకు తప్పిపోయిన ఒక బాలుడు అయిన గోగుల జగదీష్ యొక్క ముఖం మ్యాచ్ అయిందన్నారు.వెంటనే పోలీస్ సిబ్బంది నంద్యాల ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ దగ్గరకు వెళ్ళి అక్కడ ఉన్న ఆటో డ్రైవరులకు,ప్రయాణికులకు సదరు ఇద్దరు పిల్లల ఫోటోలు చూపించి ఆచూకీ గురించి విచారిస్తూ ఉండగా రాత్రి 11:30 గంటల సమయంలో ఒక ఆటో డ్రైవరు,మేము వెతుకుతన్న పిల్లలిద్దరిని దగ్గరలో రోడ్డుపై చూసినాను అని చెప్పారన్నారు.సదరు ప్రదేశం దగ్గరకు వెళ్ళు సరికి తప్పిపోయిన ఇద్దరు పిల్లలు అక్కడే ఉన్నారన్నారు.వారిని పట్టుకొని, విచారించగా ఇద్దరు పిల్లలు తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాము అని,స్కూల్ లో చిన్న తప్పు పని చెయ్యడం వలన మేడమ్ మందలించి, వారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేస్తాము అని చెప్పగా, ఇద్దరు పిల్లలు బయపడి ఇంటికి వచ్చి, స్కూల్ బుక్స్ ఇంట్లో పెట్టి, ఇంట్లో ఉన్న బట్టలు తీసుకొని ఎక్కడికైనా వెళ్ళి హాస్టల్ లో ఉందాము అని అనుకోని,ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా వచ్చినాము అని చెప్పారన్నారు.తరువాత మహానంది పోలీసులు ఇద్దరు పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిల్లింగ్ చేసి, తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగిందన్నారు.దర్యాప్తులో భాగంగా ఆర్టిజిఎస్ సీసీటీవీ 360 అనేది ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసిన సమగ్ర సీసీటీవీ పర్యవేక్షణ మరియు నిర్వహణ వ్యవస్థ మరియు ఇతర సాంకేతిక ఆధారాలను వినియోగించి తప్పిపోయిన ఇద్దరు బాలురు ఆచూకీని గుర్తించడం జరిగిందన్నారు. ఫిర్యాదు అందిన గంటన్నర లోపే తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించిన నంద్యాల రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ,మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ,బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్, గోస్పాడు ఎస్ఐ సుధాకర్ రెడ్డి మరియు వారి సిబ్బందిని,ఎస్పీ,ఏఎస్పీలు ప్రత్యేకంగా అభినందించారు.తప్పిపోయిన,మరియు ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే 112 నెంబర్ గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో కానీ ఫిర్యాదు చెయ్యాలని కోరారు.దీనివల్ల వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.





# కడప "స్మార్ట్ కిచెన్"కు జపాన్ "జైకా" ప్రశంసలు..!!

**జైకా, నీతి ఆయోగ్ ప్రతినిధులతో వీసీ ద్వారా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం**

**విద్యారంగంలో "స్మార్ట్ కిచెన్" ఒక స్ఫూర్తిని నింపుతోందని "జైకా" నిపుణురాలు యుమికో ఓనిషి అభినందనలు**

**విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, నాయకత్వ వికాసానికి ఆదర్శ నమూనాగా "స్మార్ట్ కిచెన్ - ఏఎన్‌టీఎస్ ప్రాజెక్టు**

**జపాన్ పాఠశాలలతో పరస్పర సహకారానికి ముందుకొచ్చిన ప్రతినిధులు**

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నంది పత్రిక** కడప జిల్లాలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ.. కేవలం సుచీ రుచికర భోజనాన్ని అందించడమే కాకుండా.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, సమైక్య భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వినూత్న కార్యక్రమంగా విద్యా రంగంలో స్ఫూర్తిని నింపుతోందని జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జైకా) నిపుణురాలు యుమికో ఓనిషి ప్రశంసించారు. బుధవారం జపాన్‌భారత్ అభివృద్ధి సహకార కార్యక్రమంలో భాగంగా జైకా నిపుణులు యుమికో ఓనిషి, నీతి ఆయోగ్ ప్రతినిధులతో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోనే ప్రతిష్టాత్మకంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్ నిర్వహణ, "ప్రాజెక్ట్ ఏఎన్‌టీఎస్" అమలు విధానాన్ని పిపిటి ద్వారా సమగ్రంగా వివరించగా, జైకా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా పరిపాలన "ప్రాజెక్ట్ ఏఎన్‌టీఎస్" (ూాష్ఱశీఅ టశీతీ చీబ్‌తీఱఅశీఅ ఎష్ట్రతీశీబస్త్ర ఐఱంఎఱజూశ్రీఱఅవ, ఎఖఎఱశీతీని & ఝబఅక్ష్ఱశీఅ) ను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమైక్యతా భావన, పరిశుభ్రత, బాధ్యత, నాయకత్వ లక్షణాలు, ఆహారం పట్ల గౌరవం, ఆహార వృథా నివారణ వంటి విలువలను పెంపొందించే అభ్యాస అవకాశంగా మలుస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం సమన్వయంతో ప్రతిరోజూ నిర్దిష్ట విధానాలను అమలు చేయడం ద్వారా.. ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించి, పోషకాహారంతో పాటు మంచి ప్రవర్తన కలిగిన బాధ్యతాయుత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే "ఏఎన్‌టీఎస్" ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని వివరించారు..

జిల్లాలో ప్రస్తుతం 38 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,788 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు లక్ష మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడి, పరిశుభ్రమైన, పోషకాహార మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహార తయారీ, రవాణా, నాణ్యత, ఉష్ణోగ్రత, సమయపాలన వంటి అన్ని అంశాలను డిజిటల్ విధానంలో పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. మధ్యాహ్న భోజనాన్ని కేవలం ఆహార పంపిణీ కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, పరిశుభ్రత, బాధ్యత, నాయకత్వం, ఆహారం పట్ల గౌరవం పెంపొందించే సాధనంగా మార్చేందుకు "ప్రాజెక్ట్ ఏఎన్‌టీఎస్" కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం పది పాఠశాలల్లో అమలవుతున్న ఈ నమూనాను దశలవారీగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని చెప్పారు.

భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం, క్రమపద్ధతిలో భోజనం చేయడం, అవసరమైనంత మేర వడ్డించడం, ఆహార వృథాను తగ్గించడం, భోజనం అనంతరం కిచెన్ లో పరిశుభ్రత పాటించడం, తడి పొడి వ్యర్థాలను వేరు చేయడం వంటి అంశాలను విద్యార్థుల దైనందిన అలవాట్లుగా తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ వివరించారు. పాఠశాల తోటలు, వ్యవసాయ క్షేత్రాలు, స్మార్ట్ కిచెన్ల సందర్శనల ద్వారా ఆహారం ఉత్పత్తి నుంచి వినియోగం వరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో "జైకా" నిపుణురాలు యుమికో ఓనిషి మాట్లాడుతూ.. కడప జిల్లా యంత్రాంగం రూపొందించిన స్మార్ట్ కిచెన్ నమూనా ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల్లో ప్రవర్తనా మార్పు తీసుకువచ్చే విద్యా ప్రక్రియగా మలచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంపై సమగ్ర పత్రాలు సిద్ధం చేస్తే వాటిని అధ్యయనం చేసి ఇతర ప్రాంతాలకు కూడా పరిచయం చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న "జైకా" బృంద సభ్యులు హితోమీ హమాడా, బినయ్ పట్నాయక్, మోహిత్ సూద్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నీతి ఆయోగ్ రాష్ట్ర నోడల్ అధికారి కార్తీక్ రెడ్డి లు పాల్గొని.. "స్మార్ట్ కిచెన్ వ్యవస్థ – "ప్రాజెక్ట్ ఏఎన్‌టీఎస్" కార్యక్రమంపై ప్రశంశలతో పాటు పలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రఘణంగా విద్యార్థుల ప్రవర్తన, ఆరోగ్యం, పోషకాహార స్థితిపై ప్రాథమిక సమాచారం సేకరించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే ప్రతి సిబ్బంది బాధ్యతతో కాకుండా.. మనసు పెట్టి మానిటరింగ్ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు.జపాన్ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన విధానాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేయాలనే ఆసక్తిని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేయగా.. దీనికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని.. జైకా ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో కడపజపాన్ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే జిల్లాలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ల ద్వారా అమలవుతున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం" అమలు తీరును ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించాలని "జైకా" ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఆహ్వానించగా వారు మరింత ఆసక్తిని వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థుల విద్యతో పాటు, పౌష్టికాహారం, క్రమశిక్షణా చర్యలను అభివృద్ధి చేసే చక్కటి కార్యక్రమాన్ని వినూత్నంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ ను జైకా ప్రతినిధులు అభినందించారు. ఈ విసి కార్యక్రమానికి కలెక్టర్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ తోపాటు.. డీఈవో శంశుద్దీన్, సమగ్రశిక్ష ఏపిసి అనురాధ, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు హాజరయ్యారు.–




## మాజీ సర్పంచ్ తొప్పెల చెన్నయ్య మృతికి సంతాపం.
## డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్



**నందిపత్రిక –ప్యాపిలి** ప్యాపిలి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాసులు తండ్రి, మాజీ సర్పంచ్ తొప్పెల చెన్నయ్య స్వర్గస్తులవడం పట్ల ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. చెన్నయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చెన్నయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దివంగత తొప్పెల చెన్నయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఈ లోటును తట్టుకునే శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటున్నాము" అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు.



**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తుశీదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధ వారం నాడు డోన్ నియోజకవర్గం,బేతంచెర్ల మండలం,బలపాలపల్లె గ్రామంలో "ఇంటింటికీ తెలుగుదేశం"కార్యక్రమాన్ని తీసుకు పోవడం జరిగింది.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి,227 బూత్ కన్వీనర్ రాచపోగుల ఈశ్వరయ్యలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వస్తున్నాయని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటిగా నేరవేరుస్తున్నదని,కూటమి ప్రభుత్వం పై 227 బూత్ లోని ప్రజలలో మరింత విశ్వాసం పెంచిందని వారన్నారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు,ఇంట్లో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద సంవత్సరానికి 15వేలు రూపాయలు,దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సుప్రయాణం,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా 20 వేలు రూపాయలతో పాటు, తదితర హామీలను నెరవేరుస్తుందని అన్నారు. అంతే గాకుండా భవిష్యత్తులో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నతిమ్మిగాళ్ళ మద్దిలేటిస్వామి,ఓబిగారి మద్దిలేటి,ముద్దవరం భాగ్యమ్మ,పిక్కిలినాగమ్మ,రాజేశ్వరి,సీతారాపురం లక్ష్మీదేవి,డి.మద్దిలేటి స్వామి,డి.చిన్నతిమ్మయ్య,గిత్త మధు,పిక్కిలిమధుశేఖర్,పైఇంటి సుందర్ రాజులతో పాటు స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మూరు కొట్టాలలో ఇంటింటికి తెలుగు దేశం.
### నిర్వహించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



**బేతంచెర్ల ఆగస్టు 5 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభి వృద్ధి ఇంటింటికి తెలుగుదేశం." కార్యక్రమంలో భాగంగా 10వ రోజు బేతంచర్ల మండలంలోని కొమ్మూరు కొట్టాల గ్రామంలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం నాడు గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## బద్వేల్ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్-ఏబీవీపీ



**బద్వేల్, ఆగస్ట్ 5 ( నంది పత్రిక)** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆగస్టు 5న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్ బద్వేల్ నియోజకవర్గంలో పూర్తిగా విజయవంతమైంది.ఈ బంద్‌లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను ఏబీవీపీ నాయకులు విజయవంతంగా బంద్ చేయించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు అభిలాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 6,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీతో సహా అన్ని కోర్సుల ప్రవేశాలను తక్షణమే పూర్తిచేసి, విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి అకాడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు.అలాగే సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని,జీవో నంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ బంద్‌కు సహకరించిన ప్రతి కళాశాల యాజమాన్యానికి,విద్యార్థులకు ఏబీవీపీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని,లేనిచో రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర, హర్ష, కార్తీక్, శివ, చందు,బ్రాహ్మయ్య, ముని, మహేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం.. వైద్యులు డాక్టర్ అంజలి




**చాగలమర్రి ఆగస్టు 5 నంది పత్రిక** ఆరోగ్యమే మహాభాగ్యమని , పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని వైద్య చికిత్సకు హాజరైన రోగులకు అవగాహన కల్పించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జ్వరము టైఫాయిడ్, షుగర్, బిపి, తదితర వైద్య పరీక్షలు సంబంధిత వైద్యశాలలో చేయించుకోవాలని తెలిపారు. వైద్య సలహాలను పాటించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెడతాం.





## తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నంది పత్రిక** తిరుమల శేషాచల కొండల నుండి వచ్చే ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. సిటీ ఆఫ్ లేక్స్ ప్రాజెక్ట్ లో భాగంగా మున్సిపల్, తుడా, ఇరిగేషన్ అధికారులతో కలిసి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, కమిషనర్ శారదా దేవి లు నగరంలోని దివ్యరామం, మాల్వాడి గుండం, కపిల్ తీర్థం ఫారెస్ట్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా శేషాచల కొండల నుంచి వచ్చే వర్షపునీటిని నిలువ చేసేందుకు పరిశీలన చేశామన్నారు. నీటిని ఇక్కడే నిల్వ చేయడం భూగర్భ జలాలు పెరగడంతో పాటు తిరుపతి లో నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. కపిల్ తీర్థం ఫారెస్ట్ లో మూడు కుంటలు ఉన్నాయని వాటిని మరింత పెంచితే కొంతమేర నీటిని నిల్వ ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. 200 మీటర్ల మేర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఐదు కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రదేశంలో మరింత పెద్దగా పాండ్స్ ఏర్పాటు చేయగలిగితే తిరుపతికి నీటి కొరత తీరుతుందని తెలిపారు. తిరుపతి ప్రజలతో పాటు, తిరుమలకు వచ్చే భక్తులకు తగినంత నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రకృతికి దెబ్బ తినకుండా ఈ ప్రదేశంలో నీటి నిలువ చేసేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పేరూరు చెరువును కూడా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు రవీంద్ర, శ్యాంసుందర్, ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు ప్రసాద్, భాషా, హార్టికల్చర్ ఆఫీసర్ మాలతి, ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, తుడా, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.





## మాజీ సర్పంచ్ నాగభూషణం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల.



**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెరువ నాగభూషణం రెడ్డి కుటుంబాన్ని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి బుధవారం పరామర్శించారు. గత పది రోజుల క్రితం వైసీపీ నేత మాజీ సర్పంచ్ నాగభూషనం రెడ్డి యొక్క తండ్రి మృతి చెందగా నాటి సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల నేడు నేరుగా చెన్నూరు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నాగభూషణం రెడ్డి తండ్రి గ్రామంలో పెద్దమనిషిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరి బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల వైసీపీ కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, ఇసుకపల్లే భూపాల్ రెడ్డి, వైసీపీ యూత్ లీడర్ దొర్నిపాటి ఇజాజ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మహానంది ఆగస్టు 05 (నంది పత్రిక):-** మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను వ్యవసాయ అధికారులు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పంటల బీమా నమోదుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఈ నెల 15వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు,అకాల వర్షాలు, వరదలు, కరువు వంటి అనూహ్య పరిస్థితిలు ఎదురై పంట నష్టం వాటిల్లినప్పుడు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చేది పంట బీమా మాత్రమేనని స్పష్టం చేశారు. రైతులు పంట బీమా కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లు, సంబంధిత బ్యాంకులు , రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. భీమా నమోదు సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లేదా వన్ బి బ్యాంకు ఖాతా పుస్తకము ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని నమోదు పూర్తయిన తర్వాత ఇచ్చే రసీదును తప్పనిసరిగా భద్రపరచుకోవాలని తెలిపారు. వరి పంటకు ఎకరాకు 800 రూపాయలు మొక్కజొన్నకు 660 రూపాయలు, మినుము పంటకు 190 రూపాయలు ప్రీమియం చెల్లించాలని సూచించడం జరిగినది. పంట బీమా ఏ పంట కైతే చేయించుకుంటారో ఆ పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ రెవెన్యూ అధికారి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గుంటూరు.. తిరుపతి రైలు స్టాపింగ్ ను కోవెలకుంట్ల స్టేషన్లో కొనసాగించాలి

### స్టేషన్ మేనేజర్ కు బిజెపి వినతిపత్రం

**కోవెలకుంట్ల ఆగస్టు 5నందిపత్రిక** గుంటూరు నుండి తిరుపతి వెళ్లే గుంటూరు రైలు ప్రారంభం నాటి నుండి కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు తాత్కాలిక నిలుపుదల ప్రతిపాదనతో నడపబడుతుఉన్నది మరియు ఈ ప్రతిపాదన ఆగస్టు నెలలో ముగియనుండటం తో రైలు నిలుపుదలను కోవెలకుంట రైల్వే స్టేషన్ నందు కొనసాగించాలని అలానే నిలుపుదల ను శాశ్వత ప్రతిపాదనలను ఉన్నత అధికారులకు పంపించేలా చర్యలు చేపట్టాలని కోవెలకుంట్ల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రైల్వే స్టేషన్ మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం నందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజీ గల లింగన్న, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు బీసీ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎం.సీతా రామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు భగీర రెడ్డి, మండల నాయకులు పవన్ కుమార్ డి.ఎస్ భాష పాల్గొన్నారు.



## టిడిపి ప్రభుత్వంతోనే ప్రజలకు అసలైన లబ్ధి: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**వెలుగోడు ఆగస్టు 05 (నంది పత్రిక):** తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి కొండంత అండగా నిలుస్తున్నాయని, టిడిపి పాలనలోనే ప్రజలందరికీ అసలైన లబ్ధి చేకూరుతుందని శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు. వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్‌లో బుధవారం సాయంత్రం బూత్ ఇంచార్జ్ డాక్టర్ జాకీర్ నివాసం నుంచి "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల అమలుపై ప్రజలతో నేరుగా ముచ్చటించారుసంక్షేమ పథకాలపై ఆరా: కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న

**తల్లికి వందనం అన్నదాత సుఖీభవ**

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ** వంటి పథకాల లబ్ధి ప్రజలకు సక్రమంగా అందుతుందో లేదో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సాంకేతిక కారణాల వల్ల పథకాల లబ్ధి పొందని అర్హులు ఉంటే, వారి పూర్తి వివరాలను వెంటనే నమోదు చేసుకుని తన దృష్టికి తీసుకురావాలని బూత్ ఇంచార్జీలను, నాయకులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**వైసీపీ మోసపూరిత మాటలను నమ్మవద్దు:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు చేసే మోసపూరిత వ్యాఖ్యలను, ప్రచారాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని కోరారు. ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, మద్దెల శంకర్ రెడ్డి, ఎల్లాల కృష్ణుడు, సూర్యనారాయణ, అమీర్ హంజా, ఖలీల్ ఖాన్, బలుసా రాము, సంజీవరాయ ప్రసాద్, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని యాగంటిలో సహస్ర ఘటాభిషేకం





**బనగానపల్లె ఆగస్టు 5 నంది పత్రిక** యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము నందు రాష్ట్రములో వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే కాంక్షిస్తూ దేవాదాయ శాఖ కమీషనరు గొల్లపూడి వారి ఉత్తర్వుల మేరకు వరుణజప సహిత సహస్ర ఘటాభిషేకం నిర్వహించడం జరిగినది. కార్యక్రమము లో భాగంగా స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, సహస్ర ఘటాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌలీశ్వర్ రెడ్డి, సభ్యులు రామశేఖర్,తిరుమలయ్య, సురేష్,శ్రీరాములు, రాజేష్,భరతుడు, జయలలిత, ఆదిరాజు, మంజులాదేవి, సుశీలమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలుఅమృతంతో సమానం



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 05 (నంది పత్రిక):** తల్లి బిడ్డకు పట్టేపాలు అమృతంతో సమానమని అంగనవాడి కార్యకర్త సునీత తెలిపారు. బుధవారం మండలంలోని నర్సాపురం గ్రామం లో ఉన్న అంగనవాడి1 వ సెంటర్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా తల్లులకు పాల ప్రాముఖ్యత గురించి పుట్టిన గంటలో తల్లిపాలు ఇవ్వాలని 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు .ఉద్యోగం చేసే మహిళలు తల్లిపాలను గాజు గ్లాసులలో పిండి ఫ్రిజ్లో పెట్టుకొని బిడ్డకు పాలు ఇవ్వాలి అంతేకానీ ఉద్యోగం చేస్తున్నామని పాలు ఇవ్వకుండా ఉండకూడదు అన్నారు. తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుంది తద్వారా వ్యాధులనుండి ఎదుర్కొనే శక్తి ఉంటుందన్నారు .తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా సహాయపడుతుందన్నారు 7 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ హారము ద్రవపదార్థాల తో కూడిన అనుబంధ హారం ఇవ్వాలని చక్కర పప్పు ఆయిల్ ఎక్కువ వాడకూడదన్నారు. అతి తక్కువ మోతాదులు ఉపయోగించి బిడ్డకు అనుబంధం ఆహారం ఇవ్వాలి తద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధగా డి ఎస్సీ కి నిరసనగా రిలే నిరాహార దీక్షలు



**బనగానపల్లె ఆగష్టు 5నందిపత్రిక** రాష్ట్ర ప్రభుత్వము ఉపాధ్యాయ నియ నియామకాల్లో చేసిన అక్రమాలకు నిరసనగా గురువారము మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వైసిపి ప్రచార కార్యదర్శి సిద్ధం రామ్మోహన్ రెడ్డి తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు రిలే నిరాహార దీక్షలు మొదలవుతాయని వైఎస్ఆర్సిపి కార్యాలయం ఎదురుగా ఈ దీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భూ రీ సర్వే కు సహకరించాలి.



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 05 (నంది పత్రిక):** భూ రీసర్వే కు రైతులు సహకరించాలని తాసిల్దార్ నాగవీణ కోరారు. బుధవారం మండల కేంద్రమైన రుద్రవరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రీ-సర్వే ప్రాజెక్టు'పై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ, పాత కాలపు ఇనుప గొలుసుల (చైన్) విధానానికి స్వస్తి పలికి ఆధునిక డ్రోన్ మరియు శాటిలైట్ టెక్నాలజీతో కచ్చితమైన భూమి కొలతలు చేస్తున్నామని వ్యవసాయదారులకు వివరించారు. సర్వే జరిగే సమయంలో రైతులు లేదా వారి ప్రతినిధులు తప్పనిసరిగా తమ పొలం వద్ద ఉండి అధికారులకు హద్దులను కచ్చితంగా చూపించాలని, లేనిపక్షంలో పొరపాట్లు జరిగి భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని సూచించారు. భూ రికార్డుల భద్రత కోసం కొత్తగా 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని తీసుకువస్తున్నామని, దీని ద్వారా రైతుల ప్రమేయం లేదా ఓటీపీ లేకుండా రికార్డులను ఎవరూ మార్చలేరని, తద్వారా భూములకు పూర్తి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రైతులకు అందించే ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్పీఎం)లో ఎకరాకు 5 సెంట్ల కంటే ఎక్కువ వ్యత్యాసం ఉంటే రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయవచ్చని, వాటిని తాము పరిష్కరిస్తామని పేర్కొన్నారు. దశాబ్దాల నాటి భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం సదుద్దేశంతో ఈ సర్వేను చేపట్టినందున, రైతులందరూ సర్వేయర్లు, వీఆర్వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంజీవరెడ్డి, నాయకులు ఎల్వి రంగనాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల స్కందా కాలనీలో చోరీ

### తాళం వేసిన ఇంటిని దోచిన దొంగలు

### చోరీ ఆధారాల కోసం దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**కోవెలకుంట్ల ఆగస్టు 5 నందిపత్రిక** కోవెలకుంట్ల పట్టణంలోని స్కందా కాలనిలో చోరీ జరిగింది. కాలనీలో నివసిస్తున్న రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ బాబయ్య ఇంట్లో చోరీ జరిగింది. బాబయ్య హైదరాబాదులో ఉన్న తన కుమారులను చూడడానికి 10 రోజుల క్రితం ఇంటికి తాళం వేసి వెళ్లాడు. దీంతో ఇంటికి తాళం వేసినట్టు గమనించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి బీరువా పగలగొట్టి దాదాపు 4 తులాల బంగారం 5వేల రూపాయల నగదు అపహరించినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి బాబాయ్ పిర్యాదు మేరకు చోరీ జరిగిన బాబయ్య ఇంటిలో ఆధారాలు సేకరణలో తనిఖీలు చేపట్టారు. బాబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

## స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకోవాలి.




**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 05 (నంది పత్రిక):** రైతులు ప్రస్తుత తరుణంలో స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. బుధవారం రుద్రవరం మండలం లోని కోటకొండ గ్రామం లో ఎల్ నినో ప్రభావం పై పంటల స్థితిగతుల మీద వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల బృందం, జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వారిచే రుద్రవరం మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో ఆచార్యఎన్జీరంగా అగ్రికల్చర్ కాలేజ్ మహానంది అసోసియేట్ డీన్ శ్యామ్ రాజు నాయక్ వారి స్టూడెంట్స్ తో కలిసి కోటకొండ గ్రామం లో ఎల్ నీనో పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. న ఈ కార్యక్రమంలో. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమణమ్మ మాట్లాడుతూ ఎల్ నీ ఓ ప్రభావం వలన సకాలంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బంది పడుతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు తక్కువ కాలపరిమితి గల పంటలపై దృష్టి సారించాలని అడపదడపా పడుతున్న వర్షాల వలన మొక్కజొన్న ,మినుము, పెసర ,సజ్జ తదితర స్వల్పకాలిక పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలలో రసాయనక ఎరువులు మోతాదు వ్యవసాయ అధికారులు సూచనల ప్రకారం ఎరువులు మోతాదు వాడాలని తెలిపారు ,ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరమణ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ రెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అలేఖ్య విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రిఎస్ అసిస్టెంట్ ఉమాదేవి, గ్రామ నాయకులు జంగిటి రాజు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల నిరీక్షణకు తెర...

## బలవారిగూడెం రోడ్డు పనులు ప్రారంభం





**రూ.2.51 కోట్లతో బలవారిగూడెం బీటీ రోడ్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రోషన్**

**చింతలపూడిలో అభివృద్ధి జోరు: జేసీబీ ఎక్కి రోడ్డు పనులు ప్రారంభించినలి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**చింతలపూడి బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నంది పత్రిక**

చింతలపూడి ప్రజల 20 ఏళ్ల కల నెరవేరింది. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి బలవారిగూడెం వరకు 4.5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణ పనులకు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బుధవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.

రూ. 2.51 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చిన యువత, కార్యకర్తలు "జై రోషన్... జై జై రోషన్" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అభిమానులు ఎమ్మెల్యేను భుజాలపై మోస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ స్వయంగా జేసీబీ ఎక్కి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతలపూడి అభివృద్ధే తమ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చొరవతోనే సాధ్యమైందని అన్నారు. "మాకు మంచి చేసిన నాయకుడికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. భవిష్యత్తులోనూ ఆయనే మా ఎమ్మెల్యేగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, అభిమానులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# తల్లిపాల వారోత్సవాలు



**చాగలమర్రి ఆగస్టు 5 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని శెట్టివీడు గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవం పై సంబంధిత వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి అని , పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టాలన్నారు. మాత శిశు రక్షణకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేష్, వాణి, ఆశ వర్కర్ రేష్మ, అంగన్వాడి టీచర్ జాన్ బేబీ, సంతోషమ్మ, అంగన్వాడి సహాయకురాలు ఓలమ్మ, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై రేపు నుండి జరుగబోయే రిలే నిరాహారదీక్షలకు సిద్ధం కండి

**మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**

**కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదు**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు5 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో చేసిన అక్రమాలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తల సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఇప్పటివరకు కూడా ప్రజలను మోసం చేస్తూనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరి ముఖ్యంగా యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందని డిఎస్సి రాసిన యువకులు చేసిన మోసాన్ని తట్టుకోలేక తిరగబడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని యువతకి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ముందుగా ఉయ్యాలవాడ మండలంలో మొదలుకానున్న డీఎస్సీ అవకతవకలపై రిలే నిరాహార దీక్షకు వైసిపి కార్యకర్తలు వైసీపీ నాయకులు సిద్ధం కావాలని తెలిపారు. సిరివెళ్ల, చాగలమర్రి రుద్రవరం, ఆళ్లగడ్డ,ఈ నాలుగు రోజుల్లో అత్యంత కీలకంగా మారనుందని ఆయన స్పష్టం చేశారు. చివర రోజు ఆళ్లగడ్డ పట్టణంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తో నిరసన భారీ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమైన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ,వీరభద్రుడు అమర్నాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, సిరివెళ్ల సలాం, కుమార్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహా రెడ్డి ,మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి, మాదం చెన్నయ్య,ఆరు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్, ఆగస్టు5 నంది పత్రిక** గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్అధికారులను ఆదేశించారు.బుధవారం అమరావతి, సచివాలయం నుండి పోలవరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల అన్ని శాఖల అధిపతులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టరేట్ ఛాంబర్ నుంచి బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమగోదావరి జిల్లాలో పుష్కరాల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరిస్తూ జిల్లాలో మొత్తం 34 ఘాట్లను గుర్తించ డం జరిగిందని అన్నారు.వీటిలో ఆచంట నియోజ కవర్గం పెనుగొండ మండలంలో 3, ఆచంటలో 6, పాలకొల్లు నియోజ కవర్గం ఎలమంచిలి మండలంలో 13, నర్సాపురం నియోజ కవర్గం నరసాపురం లో 12 ఘాట్లను గుర్తించామన్నారు. గాట్ల అభివృద్ధికి, విస్తృత ఏర్పాట్లకు ఇప్పటికే సంబంధిత శాఖల అధికారుల కు ఆదేశాలు జారీ చేయడమైనదని తెలిపారు. పుష్కరాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, సురక్షిత తాగునీరు, పారిశుధ్య నిర్వహ ణ, పార్కింగ్ స్థలాల కేటాయింపు తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పట్టణాలకు విచ్చేసిన యాత్రికులు బస చేసేందుకు అనువుగా విడిది ఇళ్లను అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాల ని అన్నారు. విడిది ఇల్లు అద్దెకిచ్చే వారి వివరాలను సేకరించి భక్తులకు తెలియ జేసే విధంగా చర్యలు తీసుకో వాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం గాట్ల సమీపంలో టెంట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. పుష్కరాల నిర్వహణలో అత్యంత కీలకమైన గోదావరి హారతి కి అత్యంత ఆధ్యాత్మిక మైన కుంభమేళ మాదిరిగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో పుష్కర స్నానాల కోసం మొత్తం 34 ఘాట్లను గుర్తించడం జరిగిందని, వీటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, భక్తుల వినియోగానికి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తులు సురక్షితంగా స్నానం చేయడానికి, పిండ ప్రదానాలు, ధార్మిక కార్యక్రమాలు చేసుకోవడానికి అనువుగా ప్రత్యేకం గా షవర్లను, స్త్రీలు దుస్తులు మార్చుకు నే గదులను అవసర మైన మౌలిక వస తులను ఏర్పా టు చేయాలన్నారు.



పుష్కరాల సమ యంలో రద్దీని నివారించేందుకు పక్కాగా ట్రాఫిక్ మళ్లింపు, రూట్ మ్యాప్ ప్రణాళిక సిద్ధం చేయాల న్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల నుంచి భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునే లా స్పష్ట మైన సూచికలతో కూడిన రూట్ మ్యాప్ లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేట్ లేఅవుట్లలో పార్కింగ్ కు ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా భద్రత, అవగాహన విషయమై ఓలా, ఉబర్ నడిపే ఆటో డ్రైవర్లు, స్థానిక వాహనదారులకు వేగ నియంత్రణ, ప్రయాణికుల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్ర మాలు నిర్వహించా లని అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర పారిశుధ్య పనులు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు.

# జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్,ఆగస్టు 5, నంది పత్రిక**జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. అమరావతి సెక్రటేరియట్ నుండి బుధవారం ఇండస్ట్రీస్ ప్రధాన కార్యదర్శి యువరాజ్ ఎంఎస్ఎంఈ, ఇండస్ట్రియల్ పార్కులపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ అబ్దుల్ రహీం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రధాన కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ జిల్లాలలో పరిశ్రమల అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలకు భూమి కేటాయించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలలో రెండు ప్రైవేటు స్థలాలు అభివృద్ధి చేయడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ సెక్రటరీకి తెలియజేశారు. జిల్లాలో నరసాపురం నియోజకవర్గం లిఖితపూడి, ఉండి నియోజకవర్గం విస్సాకోడేరు లలో 2 ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల కోసం అద్దె ప్రాతిపదికపై పారిశ్రామిక షెడ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఏపీఐఐసీ ప్రభుత్వ వెబ్సైట్లో ప్రభుత్వ భూమిని ఆన్లైన్లో ఉంచడం జరుగుతుందని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకుంటే వారికి కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.



# పిజిఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలి.




**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నందిపత్రిక** కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో బుధవారం పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార నాణ్యత పై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పిర్యాదుల పరిష్కారంలో ఇచ్చే ఎండార్స్మెంట్ సక్రమంగా ఉండాలన్నారు. పిజిఆర్ఎస్లో వచ్చిన ఫిర్యాదు తమ శాఖకు సంబంధించినది కానట్లయితే వెంటనే ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తే సంబంధిత శాఖకు పంపిస్తామన్నారు. ఒక పిర్యాదు పరిష్కారం పలు శాఖలు కలిపి చేయవలసి వస్తే మండల స్థాయి కమిటీలో చర్చించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఫిర్యాదుదారులతో మాట్లాడి నిర్దేశించిన గడువులోగా పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఫిర్యాదు పరిష్కారం తమ పరిధిలో కానీ సందర్భంలో సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలియజేయాలన్నారు. గత ఆరు నెలల కాలంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార నాణ్యత పై థ్రీ ఆడిట్ ద్వారా విశ్లేషించడం జరిగిందన్నారు. క్రింది స్థాయి ఉద్యోగులు ఎండార్స్మెంట్ ఏ విధంగా ఇస్తున్నది అధికారులు స్వయంగా పరిశీలించాలన్నారు. సక్రమమైన ఎండార్స్మెంట్ ఇవ్వని పక్షంలో సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. తగిన కారణాలు లేకుండా అర్జీలను మూసి వేయకూడదని, పౌరుల సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అందిన ఫిర్యాదుల పరిష్కారం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ పోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.ప్రభాకర్, పి జి ఆర్ ఎస్ నోడల్ డల్ అధికారి వై. దోసిరెడ్డి, డిపిఓ కే అనురాధ, డ్వామా పిడి డాక్టర్ కె. సి హెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జ. పిచ్చయ్య, డీఎస్ఓ ఎస్.సరోజ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# డీసీహెచ్‌బీ క్షేత్రస్థాయి పనులపై శిక్షణ పూర్తి స్థాయిలో నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 5 నంది పత్రిక** జిల్లా జనగణన హ్యాండ్‌బుక్2027 రెండో విడత ( సెన్సెస్ 20-2027) క్షేత్రస్థాయి పనులకు సంబంధించి సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించి, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో బుధవారం ఏ ఎస్ ఓ లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సెన్సెస్ 20 - 2027 రెండో విడత శిక్షణ తరగతి నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్‌ను జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగనాథ్ మాజీ కలిసి డీసీహెచ్‌బీ క్షేత్రస్థాయి పనులకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్2027లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో డీసీహెచ్‌బీ సమాచార సేకరణ ప్రక్రియను ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు 30 రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి, ప్రతి పట్టణానికి ప్రత్యేకంగా ఒక క్షేత్రస్థాయి సిబ్బందిని నియమించి సమాచార సేకరణ చేపట్టనున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి సంబంధించిన వినియోగదారు గుర్తింపులను సంబంధిత ఫీల్డ్ ఫంక్షన్ అధికారులు పొందుపరిచి, వారికి కేటాయించిన గ్రామాలు, పట్టణాలను మ్యాపింగ్ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఆగస్టు 7వ తేదీతో పాటు 10 నుంచి 12వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలను నిర్దేశిత శిక్షణ కేంద్రాల్లో నాలుగు రోజులపాటు నిర్వహించనున్నారని ఆమె అన్నారు. శిక్షణలో భాగంగా ఇప్పటికే అందజేసిన డీసీహెచ్‌బీ శిక్షణ పుస్తకాలను సిబ్బందికి పంపిణీ చేయడంతోపాటు, డీసీహెచ్‌బీ మొబైల్ యాప్ వినియోగంపై ప్రాక్టికల్ శిక్షణ అందించాలని అధికారులు ఆమె సూచించారు. శిక్షణ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.

శిక్షణ కేంద్రాల్లో తగిన సీటింగ్ సదుపాయం, తాగునీరు, పారిశుధ్యం, వెంటిలేషన్, ప్రొజెక్టర్, ప్రజా ప్రకటన వ్యవస్థ, ఇంటర్నెట్ కనెక్టివిటీ తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. డీసీహెచ్‌బీ క్షేత్రస్థాయి పనులకు సంబంధించిన అన్ని ముందస్తు ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, శిక్షణ కార్యక్రమాలు నిర్ణీత సమయంలో విజయవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో సెన్సెస్ జిల్లా ఇన్చార్జ భాగ్యప్ప, సూపరింటెండెంట్ శేఖర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# జర్నలిజంలో డిప్లమో కోర్స్ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్



**విజయవాడ, బ్యూరో చీఫ్ ఆగస్టు, 5. నంది పత్రిక** అతి తక్కువ ఫీజు తో "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ అందిస్తోందని ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టులకోసం ఉద్దేశించినదైనా,, జర్నలిజం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆప్రకటలో ఆయన తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారుజర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని ఆయన తెలిపారు. ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును నేర్చుకోవడంద్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ "కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తారన్నారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారన్నారు. ఈ కోర్సు కాల వ్యవధి 6 నెలలని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులు చే ;క్లాసులు నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం గం. 8 నుంచి 9 వరకు, 9 నుంచి 10 వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ (కరెస్పాండెన్సు) విధానంలో ఈ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కోర్సు పూర్తి అవుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి కోర్సు డైరెక్టర్ ఆధ్వర్యంలో అస్సైన్ మెంట్స్ రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కులకు అస్సైన్మెంట్ మార్కులు కలిపి తుది ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెల్లడిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు.వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు లో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి అప్లికేషనలను పంపుకోవాలని ఆయన సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తు తో డిగ్రీ సర్టిఫికేట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు ష్ట్రజూం://సతీఱజవ.స్త్రశీశీస్త్రశ్రీవ.ఎశీఎ/టఱశ్రీవ/ఎ/1ఖయిఔ2ూఖ ష5జూఖష-జు9ఓజ+1×ఎ=ణవీచీంమోబీదీఖ/జఱవష?బం జూ=ంష్త్రుతీఱఅస్త్ర లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను దిగువ చిరునామాకు పంపుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520 010; దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ ఈ నెల (ఆగస్టు) 20 వ తేదీ అని ఆయన తెలిపారు., సెప్టెంబర్ మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభ మౌతాయన్నారు.

# మన భూమా మన ధీమా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ







## ఇల్లు లేని నిరుపేదలకు అర్హులైన కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 5 నంది పత్రిక** ఇల్లు లేని నిరుపేదలకు ఇంకా నివాసం కోసం ఎదురుచూస్తున్నారు కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.ఆళ్లగడ్డ పట్టణ సమీపంలోని టిడ్కో హౌసెస్‌ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం సందర్శించి "మన భూమా మన ధీమా" కార్యక్రమంతో పాటు "ఇంటింటికి తెలుగు దేశం" కార్యక్రమాన్ని చేపట్టారుప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎన్నిసార్లు వచ్చినా ప్రజలు ప్రధానంగా మెయింటెనెన్స్ సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు, తాగునీటి సౌకర్యాల గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ గృహాల్లో నాణ్యత లోపాల కారణంగా పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు.వాస్తవానికి టిడ్కో హౌసెస్‌ను గతంలో చంద్రబాబు నాయుడు పట్టణాల్లో స్థలం లేని నిరుపేదలకు సొంత నివాసం కల్పించాలనే లక్ష్యంతో నిర్మించారు. అయితే గత ప్రభుత్వంలో అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించడం, కొందరు ఇళ్లను అద్దెకు ఇవ్వడం, మరికొందరు రెండు మూడు ఇళ్లు కలిగి ఉండటం వంటి అక్రమాలు జరిగినట్లు ప్రజలు ఫిర్యాదు చేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పూర్తిగా నమోదు చేసి జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తాము. డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు వంటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాముఎమ్మెల్యే అన్నారు మధ్యలో నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ పనులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు..టిడ్కో హౌసెస్ నిర్వహణ బాధ్యత మున్సిపాలిటీదా లేదా టిడ్కో సంస్థదా అనే అంశంపై ఉన్న సందిగ్ధతను కూడా సంబంధిత మంత్రితో చర్చించి స్పష్టత తీసుకుని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతాము ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతెలిపారు.. మహిళల భద్రత విషయంలో కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన కొందరి అసాంఘిక కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌తో మాట్లాడతాము. నిధుల సమస్య ఉంటే మా వంతుగా సహకరించి కెమెరాల ఏర్పాటు చేస్తాము.అదే విధంగా టిడ్కో ఇళ్లను షాపులుగా లేదా ఇతర వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న వారికి ఇప్పటికే అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే ఇతర ప్రాంతాల్లో సొంత ఇళ్లు ఉన్నవారు కూడా టిడ్కో ఇళ్లను ఆక్రమించి ఉంటే స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను తెలిపారు.లేదంటే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఎందుకంటే నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు, ఇంకా నివాసం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించి అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ సీఐ నాగరాజారావు ,మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష నాగాంజనేయులు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఇతర శాఖల అధికారులు టిడిపి నాయకులు భూమా అభిమానులు పాల్గొన్నారు.



# ఆగస్టు 7వ తేదీ (శుక్రవారం) మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు5 నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో 2వ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆగస్టు 7వ తేదీ (శుక్రవారం ) మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# టిడిపి ప్రభుత్వంతోనే ప్రజలకు అసలైన లబ్ధి: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**వెలుగోడు ఆగస్టు 05 (నంది పత్రిక):** తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి కొండంత అండగా నిలుస్తున్నాయని, టిడిపి పాలనలోనే ప్రజలందరికీ అసలైన లబ్ధి చేకూరుతుందని శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు.వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్‌లో బుధవారం సాయంత్రం బూత్ ఇంచార్జ్ డాక్టర్ జాకీర్ నివాసం నుంచి "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల అమలుపై ప్రజలతో నేరుగా ముచ్చటించారు.

**స్థానిక సమస్యలపై తక్షణ చర్యలు:** కార్యక్రమంలో భాగంగా సీపీ నగర్ ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు: రేషన్ పంపిణీ సమస్య: షాప్ నెంబర్ 7 మరియు 27 పరిధిలోని ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. అక్కడికక్కడే ఆర్‌డీఓ తో ఫోన్‌లో మాట్లాడి, రేషన్ పంపిణీ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు బియ్యం, సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి కుళాయిల హామీ: మెయిన్ పైప్‌లైన్ దూరంగా ఉండటం వల్ల తమ ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు అందడం లేదని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక బుడగ జంగాల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, "ప్రతి ఇంటికీ నీటి కుళాయి" అందిస్తామని, త్వరలోనే ఈ తాగునీటి సమస్యను శాశ్వతంగా తీరుస్తామని వారికి హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాలపై ఆరా:** అలాగే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధి ప్రజలకు సక్రమంగా అందుతుందో లేదో ఎమ్మెల్యే స్వయంగా ఆరా తీశారు. ఏవైనా సాంకేతిక కారణాల వల్ల పథకాల లబ్ధి పొందని అర్హులు ఉంటే, వారి పూర్తి వివరాలను నమోదు చేసుకుని తన దృష్టికి తీసుకురావాలని బూత్ ఇంచార్జీలను ఆదేశించారు.

**వైసీపీ మోసపూరిత మాటలను నమ్మవద్దు:**ప్రతిపక్ష వైసీపీ నాయకులు చేసే మోసపూరిత వ్యాఖ్యలను ప్రజలు నమ్మవద్దని, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, మద్దెల శంకర్ రెడ్డి, ఎల్లాల కృష్ణుడు, సూర్యనారాయణ, అమీర్ హంజా, ఖలీల్ ఖాన్, బలుసా రాము, సంజీవరాయ ప్రసాద్, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ ఫోకస్.. సమస్య పరిష్కారానికి డెడ్‌లైన్లు

**అగ్రిగోల్డ్ బాధితుల సమస్యపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**6,000 ఎకరాలకు పైగా ఆస్తుల వేలానికి సీఐడీకి ఆదేశాలు**

**ఆగస్టు 15లోగా ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశం**

**9 రాష్ట్రాల్లో బాండ్ల సేకరణకు ప్రత్యేక సెల్స్ ఏర్పాటు**

**బాధితులకు పూర్తి సమాచారం కోసం ప్రత్యేక వెబ్‌సైట్**



రాష్ట్రంలోని లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే ప్రక్రియను వేగవంతం చేశామని, వారికి తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ఇప్పటికే మూడుసార్లు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించామని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులు నిజమైన బాధితులని పేర్కొన్న మంత్రి, వారి సమస్య పరిష్కారానికి పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్‌కు సంబంధించి సుమారు 20,000 ఎకరాల భూములు ఉండగా, ఇందులో 6,000 ఎకరాలకు పైగా భూములు వెంటనే వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ వేలం ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని సీఐడీ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చరాస్తుల విషయంలో కూడా పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.అగ్రిగోల్డ్ సంస్థ తరఫున సుమారు 5 లక్షల మంది ఏజెంట్లు పనిచేసి, దాదాపు రూ. 6,000 కోట్ల డిపాజిట్లు సేకరించారని, ఇందులో రూ. 3,000 కోట్లు ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తం 18,57,290 మందికి ప్లాట్లు ఇస్తామన్న హామీతో ఈ డిపాజిట్లు సేకరించినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు పారదర్శకంగా అందుబాటులో ఉంచేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో ఏజెంట్లు పనిచేసినందున, ఆయా రాష్ట్రాల్లో బాండ్ల సేకరణ కోసం పోలీసులతో ప్రత్యేక సెల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మనోహర్ వివరించారు. సెప్టెంబర్ 15 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఆగస్టు 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం జరగనుందని, ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఆగస్టు 15 నాటికి ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేలానికి సంబంధించిన విధివిధానాలను కూడా త్వరలోనే ఖరారు చేసి, దశలవారీగా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బిజినెస్

# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు.. ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

**యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలపై చర్చ**

**దీనిపై ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందన్న ఆర్‌బీఐ**

**నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనన్న ఆర్‌బీఐ గవర్నర్**

**ఈ అంశం ఇంకా ప్రారంభ చర్చల్లోనే ఉందని స్పష్టీకరణ**

**ఎండీఆర్ సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేమని వ్యాఖ్య**




యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, అయితే ఆ భారం నేరుగా సాధారణ వినియోగదారులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. "వ్యవస్థ నిర్వహణకు ఖర్చు తప్పదు. ఆ ఖర్చును ఎవరో ఒకరు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అది సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేం. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలోనే ఆ వ్యయం భరించే అవకాశం కూడా ఉంటుంది" అని మల్హోత్రా వివరించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్' చట్ట సవరణ బిల్లు ద్వారా యూపీఐ, రూపే వంటి డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశానికి చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నోటిఫై చేసిన డిజిటల్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు లేదా చెల్లింపు సేవల సంస్థలు ఎండీఆర్ వసూలు చేయలేవు. ప్రతిపాదిత సవరణ అమల్లోకి వస్తే ఏ చెల్లింపు విధానాలకు ఛార్జీలు ఉండాలి, వేటికి మినహాయింపు ఇవ్వాలి అనే విషయాన్ని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే రోజువారీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. రూ.2,000కు పైబడిన వ్యాపార చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారని, పాలు, కూరగాయలు, కిరాణా వంటి చిన్న మొత్తాల యూపీఐ చెల్లింపులు యథాతథంగా ఉచితంగానే కొనసాగే అవకాశముందని తెలిపాయి. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండీఆర్ అమల్లో ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో ఆ వ్యయాన్ని వ్యాపారులే భరిస్తున్నారు. యూపీఐ విషయంలో కూడా తుది విధానం ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆర్‌బీఐ కూడా ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రతిపాదనను ప్రకటించలేదని గవర్నర్ స్పష్టం చేశారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో కలకలం.. గ్లాస్గోలో పాకిస్థాన్ స్టార్ బాక్సర్ కుద్రతుల్లా అదృశ్యం!

**-పాస్‌పోర్ట్, సామగ్రితో పరారైనట్లు గుర్తింపు**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన పాకిస్థాన్ బాక్సింగ్ ఫెడరేషన్**

**-యూరప్‌లో ఆశ్రయం పొందేందుకేనని బలపడుతున్న అనుమానాలు**

**-గతంలోనూ పలువురు పాక్ అథ్లెట్ల పరారు**

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో ఇటీవలే ముగిసిన కామన్వెల్త్ గేమ్స్-2026 వేదికగా ఒక షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన స్టార్ బాక్సర్ కుద్రతుల్లా గేమ్స్ విలేజ్ నుంచి అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. టోర్నీ ముగిసి పాకిస్థాన్ జట్టులోని ఇతర అథ్లెట్లు, అధికారులు స్వదేశానికి తిరుగు ప్రయాణమయ్యే క్రమంలో ఈ విషయం వెలుగులోకి రావడం పాకిస్థాన్ బాక్సింగ్ ఫెడరేషన్ (పీబీఎఫ్)కు తీవ్ర అవమానకరమైన పరిస్థితిగా మారింది.

**అసలేం జరిగింది?**

కుద్రతుల్లా 57 కేజీల ఫెదర్‌వెయిట్ విభాగంలో పాకిస్థాన్ తరఫున కామన్వెల్త్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహించాడు. అయితే క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమి పాలైన తర్వాత, ఆగస్టు 2న గేమ్స్ ముగిసి జట్టు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్న సమయంలో ఆయన ఎవరికీ చెప్పకుండా గ్లాస్గోలోని తన గది నుంచి కనిపించకుండా పోయాడు.

జట్టు మేనేజర్, అధికారులు ఆయన గదిని పరిశీలించగా.. తన పాస్‌పోర్ట్, ప్రయాణ పత్రాలు, ఇతర విలువైన సామగ్రితో పాటు ఆయన పరారైనట్లు నిర్ధారణ అయింది. కేవలం మాతృదేశానికి వెళ్లే ఎయిర్ టికెట్లను మాత్రమే గదిలోని టేబుల్‌పై వదిలేసి వెళ్లాడని పాక్ క్రీడా వర్గాలు వెల్లడించారు.

**పాకిస్థాన్ బాక్సింగ్ బోర్డు ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు!**

ఈ ఘటనపై పాకిస్థాన్ బాక్సింగ్ ఫెడరేషన్ (పీబీఎఫ్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిబంధనల ప్రకారం అథ్లెట్ల పాస్‌పోర్ట్‌లు అధికారుల వద్దే ఉండాలి. కానీ ప్రయాణ విమాన టికెట్ల నమోదు ప్రక్రియ కోసం పాస్‌పోర్ట్ అందుకున్న కుద్రతుల్లా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని గ్లాస్గో నుంచి కనిపించకుండా పోయాడని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఉదంతంపై గ్లాస్గో స్థానిక పోలీసులకు, కామన్వెల్త్ గేమ్స్ నిర్వాహకులకు పీబీఎఫ్, పాక్ కాన్సులేట్ అధికారులు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అలాగే, ఆయనపై తీవ్ర క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు పాకిస్థాన్‌లో ఒక ప్రత్యేక విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

**పాక్ అథ్లెట్లకు ఇది కొత్త కాదు!**

అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శన కోసం వెళ్లి పాకిస్థాన్ క్రీడాకారులు ఇలా మాయమవ్వడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా బ్రిటన్, జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లో జరిగిన క్రీడా పోటీలకు వెళ్లిన పలువురు పాక్ బాక్సర్లు, ఈతగాళ్ళు మాతృదేశానికి తిరిగి రాకుండా యూరప్‌లోనే అక్రమంగా ఉండిపోవడం లేదా శరణార్థి హోదా కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి ఘటనలు వెలుగుచూశాయి. పాకిస్థాన్‌లో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లభించకపోవడం, భవిష్యత్తుపై అభద్రతాభావం వల్లే అథ్లెట్లు ఇలాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం గ్లాస్గో పోలీసులు బ్రిటన్ అంతటా కుద్రతుల్లా కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



# క్రీడలు





# అజిత్ అగార్కర్ మార్పు తప్పదా? అతడి స్థానంలో మరో మాజీ స్టార్ ప్లేయర్!

**అజిత్ అగార్కర్ స్థానంపై అనిశ్చితి**

**అతడి స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ వస్తాడని ప్రచారం**

**రోహిత్ భవిష్యత్తు అంశం కీలకంగా మారిన వైనం**

**లార్డ్స్ వన్డేలో రోహిత్ సెంచరీతో మారిన సమీకరణాలు**

భారత క్రికెట్‌లో మరో కీలక మార్పుకు రంగం సిద్ధమవుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. జట్టు ఎంపిక బాధ్యతలు చేపట్టిన అజిత్ అగార్కర్ భవితవ్యంపై సందిగ్ధత నెలకొంది. ఆయన స్థానంలో భారత మాజీ స్టార్ వీవీఎస్ లక్ష్మణ్‌ను తీసుకురావాలని బీసీసీఐ పెద్దలు ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రోహిత్ శర్మ భవిష్యత్తు చుట్టూ జరిగిన పరిణామాలు కూడా ఈ చర్చకు బలం చేకూర్చినట్టు తెలుస్తోంది. బీసీసీఐ ప్రధాన ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా అజిత్ అగార్కర్ ఒప్పందం జూన్ 2026తో ముగిసింది. ఆ తర్వాత బోర్డు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఆయన కొనసాగుతారనే ప్రచారం జరుగుతూ వచ్చింది. కానీ, ఇప్పుడు అనూహ్యంగా కొత్త ముఖాన్ని తీసుకురావాలనే ఆలోచన సాగుతున్నట్టు సమాచారం. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధిపతి వీవీఎస్ లక్ష్మణ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్ రోహిత్ శర్మకు చివరిదని ముందుగా ప్రచారం జరిగింది. ఆ తర్వాతి సిరీస్‌లకు అతణ్ని పక్కన పెట్టే అంశంపై అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ, గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యంతో చర్చించినట్టు కథనాలు వెలువడ్డాయి. అయితే లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు ముందు అదే రోహిత్ చివరి మ్యాచ్ అవుతుందనే వార్త బయటకు వచ్చింది. ఆ మ్యాచ్‌లో రోహిత్ సెంచరీతో మెరవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఎంపిక కమిటీపై ఒత్తిడి పెరిగినట్టు చెబుతున్నారు. లార్డ్స్ వన్డే తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టమైన ప్రకటన చేశారు. రోహిత్ ఇంకా జట్టు ప్రణాళికల్లో భాగమేనని చెప్పారు. అతడు ఇంకా కొంత కాలం భారత జట్టుకు ఆడతాడని వెల్లడించారు. ఈ ప్రకటనకు ముందు అగార్కర్‌తో సంప్రదింపులు జరగలేదని కూడా వార్తలు వచ్చాయి. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ పది మ్యాచ్‌ల్లో ఎనిమిది ఓటములు చవిచూసింది. ఈ ప్రదర్శనపై సమీక్ష సమావేశం నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఇంగ్లండ్ పర్యటన తర్వాత సమావేశం జరగాల్సి ఉన్నా ఇప్పటికీ నిర్వహించలేదు. ఇప్పటికే భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లిపోయింది. దీంతో ఆ సమావేశం ఎప్పుడు జరుగుతుందనే ఆసక్తి నెలకొంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com